



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 14-07-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 260 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# డిజిటల్ లైబ్రరీలన్నీ ఈ ఏడాదే పూర్తి కావాలి

- పల్లెలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమానికి పెద్దపీట
- గ్రామాల్లో 14వేల ట్రై సైకిళ్లు ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్ అంగీకారం
- వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకాన్ని సమర్థవంతంగా అమలు
- తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమీక్ష



అమరావతి: గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీలు అన్నీకూడా ఈ ఏడాదే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జియో ట్యాగింగ్ చేసి నిర్మాణాల తీరుపై సమీక్ష చేయాలని తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల్లో పలు కార్యక్రమాలపై మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ప్రాధాన్యక్రమంలో పనులు చేపట్టాలన్నారు. పల్లెలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమానికి పెద్దపీట వేయాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు.

**గ్రామాల్లో 14వేల ట్రైసైకిళ్లు**


గ్రామాల్లో 14వేల ట్రైసైకిళ్లు ఏర్పాటుకు సీఎం వైఎస్ జగన్ అంగీకారం తెలిపారు. అలాగే అర్బన్ ప్రాంతాలకు సమీపంలో ఉన్న పల్లెల్లో 1034 ఆటోలు ఏర్పాటు, వాటితోపాటు మరిన్ని వాహనాలను కొనుగోలుకు సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూరల్ ప్రాంతాల్లో కూడా ఎక్కడైనా వెట్ వేస్టేజ్ ఉంటే దాన్ని తరలించేలా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ఒక ప్రత్యేక నంబర్‌ను గ్రామాల్లో డిస్‌ప్లే చేయాలని, దానికి కాల్ చేయగానే సంబంధిత వాహనం ద్వారా వేస్టేజ్ సేకరించి ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు తరలించాలని అధికారులకు సూచించారు. అపరిశుభ్రత, దోమలవల్ల రోగాలు వస్తున్నాయని అలాంటి పరిస్థితులను నివారించాలన్నారు. బలోపేతమైన పారిశుధ్య కార్యక్రమాల వల్ల ప్రజారోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.

**'వైఎస్సార్ జలకళ' ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు**

వైఎస్సార్ జలకళ ప్రాజెక్టు చాలా ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అని సీఎం జగన్ అన్నారు. లక్ష మందికి పైగా రైతులకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. చిన్నచిన్న నదులపై ఉన్న బ్రిడ్జిల వద్ద చెక్‌డ్యామ్ తరహాలో నిర్మాణాలు చేపట్టాలని, కనీసం 3, 4 అడుగుల మేర అక్కడ నీరు నిల్వ ఉండేలా చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. తద్వారా భూగర్భ జలాలు బాగా పెరుగుతాయని సీఎం జగన్ తెలిపారు. వైఎస్సార్ జలకళ ప్రాజెక్టు సమర్థవంతంగా ముందుకుసాగాలని, దానిపై ఒక కార్యాచరణ తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని బ్రిడ్జిల వద్ద ఈ నిర్మాణాలు చేయాలని, వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ముగ్గురు మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్, రెవిన్యూ, మున్సిపల్ శాఖ మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. సమగ్రసర్వేను ఉధృతంగా చేయడంపై కమిటీ దృష్టిపెట్టనుందని సీఎం జగన్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఈశాన్య రాష్ట్రాల సీఎంలతో
# ప్రధాని మోదీ వర్చువల్ భేటీ




న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ భేటీ ముగిసింది. ఈ సమావేశంలో ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న కరోనా పరిస్థితులపై ప్రధాని మోదీ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలి. కరోనా వేరియంట్లపై జాగ్రత్తగా ఉండాలి.

కొత్త వేరియంట్లపై నిపుణులు అధ్యయనం చేస్తున్నారు. కరోనా నిబంధనలను పాటించేలా ప్రజలను ప్రోత్సహించాలి. వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి." అని అన్నారు. అంతే కాకుండా ఆక్సిజన్ ప్లాంట్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రులకు ప్రధాని మోదీ సూచించారు. వ్యాక్సిన్ పై ప్రజల్లో అపోహలు తొలగించాలని ఆయన అన్నారు. 23 వేల కోట్ల రూపాయలతో ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఇక ఈ సమావేశంలో అసోం, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, మణిపూర్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం రాష్ట్రాల ముఖ్య మంత్రులు, హోం మంత్రి అమిత్ షా, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈనెల 16న ప్రధాని మోదీ మరో వీడియో కాన్ఫరెన్స్ ఈనెల 16న ఉదయం 11 గంటలకు ఏపీ, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, మహారాష్ట్ర, కేరళ సీఎంలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఈ సమీక్షలో భాగంగా కోవిడ్-19 పరిస్థితులు, వ్యాక్సినేషన్ అంశాలపై ప్రధాని మోదీ సీఎంలతో సమీక్షించనున్నారు.

# ఏపీలో కొత్తగా 2,567 కరోనా కేసులు




అమరావతి: ఏపీలో గడిచిన 24 గంటల్లో 81,763 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. కొత్తగా 2,567 కరోనా కేసులు నమోదయ్యాయి. గత 24 గంటల్లో రాష్ట్రంలో కరోనా వైరస్ ప్రభావంతో 18 మంది మృతి చెందారు. తాజాగా 3,034 మంది కరోనా బాధితులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ఇక రాష్ట్రంలో ఇప్పటి వరకు 2,31,30,708 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కాగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 18,87,236 మంది కరోనా బాధితులు

తరువాయి 2లో..

# పయ్యావుల ఆరోపణలు అర్ధరహితం

**ప్రతిపక్షం నిజాలు తెలుసుకుని మాట్లాడాలి**

**బిల్లులు లేకుండా డబ్బులు చెల్లించారన్నది అవాస్తవం**

**మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**



అమరావతి: పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ ఆరోపణలు అర్ధరహితమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మండిపడ్డారు. మంగళవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అనవసర అనుమనాలు రేకెత్తిస్తున్నారన్నారు. ఆడిట్ చేసినప్పుడు పలురకాల ప్రశ్నలు వేస్తారని.. ఆడిట్ సంస్థ ప్రశ్నలను ఆధారంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సందేహాలు ఉంటే మీటింగ్ పెట్టి పరిష్కరించుకోవచ్చని.. లేఖలు రాయటం వల్ల ప్రయోజనం ఏంటో అర్థం కావట్లేదన్నారు. బిల్లులు లేకుండా డబ్బులు చెల్లించారన్నది అవాస్తవమని మంత్రి తెలిపారు.

రూ.41 వేల కోట్లకు పూర్తి లెక్కలు ఉన్నాయని.. ప్రతిపక్షం నిజాలు తెలుసుకుని మాట్లాడాలని మంత్రి బుగ్గన హితవు పలికారు. "సీఎఫ్ఎంఎస్ వచ్చాక ట్రెజరీ ద్వారా వ్యవస్థ నడవడం లేదు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే సీఎఫ్ఎంఎస్‌ను ప్రైవేటు వ్యక్తి చేతిలో పెట్టారు. 10895 కోట్ల బిల్లులు సీఎఫ్ఎంఎస్ లోపం వల్ల పీడీ అకౌంట్స్ నుంచి వెనక్కి వచ్చాయి. సీఎఫ్ఎంఎస్ ప్రోగ్రామింగ్‌లో లోపాలు ఉన్నాయి. తెలంగాణ వాటాపై ఏపీ అప్పు తెస్తుందంటూ ఆరోపణలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంపై మనకు అప్పు ఎలా ఇస్తారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీసుకున్న అప్పును రెండు రాష్ట్రాలు కడుతున్నాయి. ప్రజలకు సబ్సిడీలు ఏమీ ఇవ్వకూడదని చంద్రబాబు అన్నారు. కోవిడ్ సమయంలోనూ 1.31 కోట్ల మందికి సంక్షేమం అందించాం. జీతాలకు ఎలాంటి ఇబ్బంది లేదు. పథకం ప్రకారం ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాల్జేయాలని కుట్రలు చేస్తున్నారని" మంత్రి బుగ్గన ధ్వజమెత్తారు.

# బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన నాయకుడు సీఎం జగన్

**ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి**



అమరావతి : బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన నాయకుడు సీఎం జగన్ అని, బలహీనవర్గాల ఎదుగుదల కోసం ఆయన కృషి చేస్తున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ సంక్షేమ పాలనను చూసి కొంతమంది ఓర్వలేకపోతున్నారని అన్నారు. దుష్ప్రచారాలను మనందరం కలిసి తిప్పి

తరువాయి 2లో..

# తగ్గనున్న కోవిడ్ కిట్ల ధరలు!



వార్త 2లో....

## జయభేరీ సంస్థకు షాకిచ్చిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: సినీ నటుడు, టీడీపీ నేత మురళీ మోహన్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురయ్యింది. హెచ్ఎండీఏ నిబంధనలను అతిక్రమించిన జయభేరి కన్‌స్ట్రక్షన్స్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జయభేరీ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నుంచి కొనుగోలు చేసిన ఫ్లాట్ విషయంలో అనేక అవకతవకలకు పాల్పడ్డారంటూ ఓ కొనుగోలుదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో కొనుగోలుదారుడికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

# ప్రపంచాన్ని వేగంగా చుట్టుముడుతోంది..

**104 దేశాలకు వ్యాపించిన డెల్టా రకం.. డబ్ల్యూహెచ్ఓ ఆందోళన**



జెనీవా: కరోనా కొత్త రకం డెల్టా వేరియంట్ ప్రపంచ దేశాలను వేగంగా చుట్టుముడుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధిపతి టెడ్రోస్ అధనామ్ హెచ్చరించారు. ఇది భౌగోళిక ముప్పుగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ కరోనా రకం 104 దేశాలకు వ్యాప్తి చెందిందని చెప్పారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.

'ప్రపంచవ్యాప్తంగా వరుసగా గత నాలుగు వారాలుగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. పది వారాల క్షీణత తర్వాత మృతుల సంఖ్యా పెరుగుతోంది. ప్రపంచ దేశాల్లో డెల్టా వేరియంట్ అత్యంత వేగంగా వ్యాపిస్తోంది. దాంతో కొత్త కేసులు, మరణాల్లో పెరుగుదల కనిపిస్తోంది. ఇప్పటికే ఇది 104 దేశాలకు వ్యాపించింది. త్వరలో భౌగోళిక ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది. ఇప్పుడు మనం ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని ఎదుర్కొంటున్నామని గుర్తుచేయాలనుకుంటున్నాను. వైరస్ ప్రజల జీవితాలు, జీవనోపాధి, ఆర్థిక వ్యవస్థల పునరుద్ధరణను మరింత గందరగోళంలో పడేస్తోంది. టీకా అందని ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. అలాగే ఏ దేశంలోనూ మహమ్మారికి ముగింపు లభించలేదు' అని టెడ్రోస్ అంతర్జాతీయ సమాజానికి మరోసారి గుర్తు చేశారు.

కరోనా దశలకు కారణమవుతోన్న కొత్త వేరియంట్లు.. ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య, మరణాలను పెంచుతున్నాయని టెడ్రోస్ అన్నారు. తొలి దశలో కరోనాను విజయవంతంగా కట్టడిచేయగలిగిన దేశాలు ఇప్పుడు తీవ్ర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అలాగే దేశాలు ఆంక్షలు సడలించే సమయంలో వైద్య వ్యవస్థ,

తరువాయి 2లో..




## 45వవార్డు లో విద్యుత్ దీపాలు ప్రారంభించిన కె.కె.రాజు



తాటిచెట్ల పాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 45 వ వార్డు ఏ ఎస్ ఆర్ నగర్ లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆనంతరం 45 వ వార్డు కార్పొరేటర్ కంపా హనోక్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలను కె కె రాజు చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మౌలిక వసతులు కల్పనకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ ప్రాంతంలో విద్యుత్ దీపాల సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ లోపు మన కార్పొరేటర్ కంపా హనోక్ మరియు వార్డు పార్టీ అధ్యక్షుడు పైడి రమణ ఆధ్వర్యంలో ఈ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం చాల అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హరిపట్నాయక్, నాని బాబు, నాయుడు, నేపాల్ శ్రీను, సన్నీ, మహేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ గుండబాల మోహన్...



శ్రీకాకుళం: జిల్లా మానవ హక్కుల జిల్లా అధ్యక్షునిగా డాక్టర్. గుండబాల మోహన్ ను ఎంపిక చేసినట్లు రిజిస్టర్ నెంబర్ 527/2019 భారత దేశ మానవ హక్కుల సంఘ ప్రధాన కార్యదర్శి కీర్తి సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు .ఈ అధ్యక్ష పదవిలో ఈయన సంవత్సరం ఉండేటట్లు పేర్కొన్నారు, అనంతరం శ్రీకాకుళం జిల్లా మానవ హక్కుల సంఘ నూతన అధ్యక్షుడైన డాక్టర్. గుండబాల మోహన్ మాట్లాడుతూ తనకి ఈ అధ్యక్ష పదవి ఇచ్చినా జాతీయ స్థాయి కమిటీ కి ధన్యవాదాలు తెలిపారు, తాను మానవ హక్కుల పై పూర్తిస్థాయిలో జిల్లాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తానని పేర్కొన్నారు, ఎవరికైనా మానవ హక్కుల బంగం కలిగినట్లయితే తమకు సంప్రదించవచ్చని ఈ సందర్భంగా తెలిపారు, త్వరలో పూర్తిస్థాయి జిల్లా మానవ హక్కుల కమిటీని ఏర్పాటు చేసినట్లు కూడా ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో న్యాయవాదులు, వైద్యులు, ఇంజనీర్లు, టీచర్లు, ప్రొఫెసర్లు, విశ్రాంత ఉద్యోగస్తులు ఎవరైనా తమ మానవ హక్కుల కమిటీ లో పని చేయాలనుకుంటే తనకు సంప్రదించ వలసినదిగా కోరారు, తమ ఫోన్ నెంబర్ :9492265697

## తడి పొడి చెత్త సేకరణ పరిశుభ్రతపై అవగాహన



ములగాడ: జీవీఎంసీ 58వ వార్డు పరిధి ఉప్పరకాలనీ, అజంతాకాలనీ, కుంచుమాంబ కాలనీ తదితర ప్రాంతాలలో మంగళవారం జోన్ - 5 కమీషనర్ మేడపురెడ్డి మల్లయ్యనాయడు, వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు గులివిందల లావణ్యలు పలు విభాగాల అధికారులతో విస్తృతంగా పర్యటించి తడి-పొడి చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, కోవిడ్ - 19 తదితర అంశాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెడ్సీ మాట్లాడుతూ ఇంట్లో గల వ్యర్థాలను తడి-పొడి చెత్తగా, ప్రమాదకర చెత్తగా వేరుచేసి తమ గృహాలకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు. అలాగే కరోనా తగ్గుముఖం పెట్టినప్పటికీ ప్రజలంతా జాగ్రత్తలు వహించాలన్నారు. 45 సంవత్సరాల వయస్సు దాటిన వారు, 5 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లల తల్లులు కరోనా వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టకూడదన్నారు. అనంతరం కుంచుమాంబ కాలనీలో గల సులాభ్ కాంప్లెక్స్ ను తణిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో ఇఇ రత్నారాజు, డిఇ ఏడుకొండలు, ఎఇ సత్యనారాయణ, ఎసీపి మధుకుమార్, శానిటరీ ఇనిస్పెక్టర్ సత్యనారాయణ, మలేరియా సూపర్ వైజర్లు శ్రీనివాస్ యాదవ్, డి శ్రీనివాసరావు, వార్డు సెక్రటరీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సినిమా ప్రియులు.... మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే




గాజువాక : కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ లోకేసులు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో థియేటర్లు తెరుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గాజువాక నియోజకవర్గ పరిధిలో సుమారుగా 12 థియేటర్లు ఉన్నాయి. ప్రభుత్వం ఆంక్షలు తొలగించినప్పటికీ కొత్త సినిమాలు లేక, అలాగే దియేటర్ లో అతి తక్కువ మంది తో బొమ్మ వేయాలంటే నిర్వహణ ఖర్చులు అధికమవడంతో ధియేటర్ యాజమాన్యాలు పెద్దగా సుముఖత చూపించడం లేదు. దీంతో సినిమా ప్రియులు మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## మాస్టర్ ప్లాన్ లోపభూయిష్టం

***- అభ్యంతరాలు తెలిపేందుకు గడువు పెంచాలి***

***- జనసేన ఫ్లోర్ లీడర్ మూర్తి యాదవ్ డిమాండ్***



విశాఖపట్నం : రాబోయే ఇరవై సంవత్సరాల కోసం విశాఖపట్నం మెట్రో రీజియన్ డవలప్ మెంట్ అథారిటీ (వీ ఎం ఆర్ డీ ఏ) రూపొందించిన మాస్టర్ ప్లాన్ లోపభూయిష్టంగా వుందని జనసేన ఫ్లోర్ లీడర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. ముసాయిదాపై అభ్యంతరాలు, సూచనలకు అవకాశం లేకుండా వుందని విమర్శించారు. వాస్తవ పరిస్థితులను, కరోనా ఉధృతిని దృష్టిలో ఉంచుకుని అభ్యంతరాలు తెలిపేందుకు మరో రెండు నెలలు గడువు ఇవ్వాల్సిందిగా ఆయను కోరారు. ఈ మేరకు వీఎంఆర్డీఏ కమిషనర్ కోటేశ్వరరావుకు లేఖ రాసారు. ఇప్పటికి ఈ డ్రాఫ్ట్ ప్లాన్ ప్రజలకు సరిగ్గా అందుబాటులో లేదని, ఇంటర్నెట్ లో అందుబాటులో పెట్టినప్పటికీ సైట్ తరచూ మొరాయిస్తుందని లేఖలో ఆరోపించారు. ప్రజలకు అర్థంకాని విధంగా గందరగోళం సృష్టించేలా ముసాయిదా ఉందని, హైకోర్టు ఉత్తర్వులు మేరకు తెలుగు భాషలో అనువదించి ప్రజలకు అందుబాటులో వుంచాలని డిమాండ్ చేసారు.

జిల్లా కార్యాలయాలతో పాటు మండల కార్యాలయాలు, వార్డ్ /గ్రామా సచివాలయాలు నందు కూడా ప్రజలకు అందుబాటు ఉంచాలని మ్మూర్తి యాదవ్ కోరారు. అభ్యంతరాలు తెలిపేందుకు రూపొందించిన ఆన్లైన్ వ్యవస్థ కూడా ఇంకా సులభతరం చేయాల్సిన అవసరం ఉందని మూర్తి యాదవ్ అభిప్రాయపడ్డారు.

## జిల్లా పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధిగా దాసరి శ్రీనివాస్



మధురవాడ : విశాఖ జిల్లా పార్లమెంట్ కమిటీ భీమిలి నియోజకవర్గ అధికార ప్రతినిధిగా టిడిపి ఆరో వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ను అలాగే వైస్ ప్రెసిడెంట్ గా వాండ్రాసి అప్పలరాజు లను నియమిస్తున్నట్లు టీడీపీ అధిష్టానం మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో తమకు సముచిత స్థానాన్ని ఇచ్చినందుకు నారా చంద్రబాబు నాయుడికి, నారా లోకేష్ కు రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చంనాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు అలాగే పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేలా కృషి చేస్తానని తెలిపారు. వీరి నియామకంపై టిడిపి సీనియర్ నేత గొల్లంగి ఆనంద్ బాబు హర్షం వ్యక్తం చేశారు, అదేవిధంగా టిడిపి నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికకాబడిన పార్లమెంటరీ మెయిన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

### మధురవాడ నాయిబ్రాహ్మణ సేవాసంఘం

## నూతన కార్యవర్గం ఏర్పాటు



మధురవాడ: మధురవాడజోన్ మొగదారమ్మ యువ జన నాయిబ్రాహ్మణ సేవా సంఘం సమావేశం మంగళ వారం మధురవాడలో డివిజన్ అధ్యక్షుడు కొలుపూరి వెంకటఅప్పారావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నట్టు భీమిలి నియోజ కవర్గం మధురవాడ డివిజన్ నాయిబ్రాహ్మణ ప్రతినిధులు తెలిపారు. ఏకగ్రీవంగా జరిగిన ఈకార్యక్రమంలో మధురవాడ జోనల్ శ్రీమొగదారమ్మ యువజన నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడిగా రెండవసారి కొలుపూరి వెంకటఅప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా శీలఅప్పారావు,కార్యదర్శి వెంకటఅప్పారావులి(తాత), క్యాషియర్ శీలసంతోష్, ఆర్గనైజర్ ఇనపకుర్తిశ్రీను, కే.సంతోష్,జి.పెంటయ్య తదితరులు ఎంపికయినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కోలుపూరి వెంకటఅప్పారావు మాట్లాడుతూ కరోణా కష్టకాలంలో మధురవాడ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న నాయిబ్రాహ్మణులు చాలా ఇబ్బందులు పడ్డారని, దశాబ్దాలుగా కులవృత్తిని నమ్ముకొని మధురవాడలో బ్రతుకుతున్నప్పటికీ ఇప్పటి వరకు చాలామందికి సొంత ఇల్లులేక చాలా ఇబ్బంది పడుతున్నామని,త్వరలోనే ప్రభుత్వందృష్టికి,మంత్రిగారి దృష్టికి మాసమస్యలను తీసుకు వెళ్తానని, శాశ్వతపరిష్కార మార్గం చూపించమని కోరుతానని తెలియజేశారు.





*గ్రేటర్ విశాఖ 24వ వార్డు గాంధీనగర్ పరిధిలో మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందికి పారిశుధ్యం కార్యాచరణ విధులు నిర్వహణలో భాగంగా 24 వ కార్పోరేటర్ సాడి పద్మారెడ్డి తడి చెత్త ను - పొడి చెత్తను ఏ విధంగా శుభ్రం చేయాలనే విషయం పై అవగాహన సదస్సు లో వివరించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో కార్పోరేటర్ సాడి పద్మారెడ్డి తో పాటు జోనల్ కమీషనర్ , ఎస్ ఎస్ - శానిటేషన్ ఇన్పెక్టర్, సి ఒ రజియా, వైస్సార్సీపీ కార్యకర్తలు,ఆర్పీలు - ప్రజలు పాల్గొన్నారు*

మొదటి పేజీ తరువాయి

## ఏపీలో కొత్తగా 2,567 కరోనా కేసులు

కోలుకున్నారు.

అంతేకాకుండా కరోనా మహమ్మారి బారినపడి మొత్తం 13,042 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం రాష్ట్రంలో 26,710 పాజిటివ్ కేసులు ఉన్నాయి. ఇక రాష్రంలో ఇప్పటి వరకు 19,26,988 మంది కరోనా బారిన పడ్డారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంగళవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.

## బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన నాయకుడు సీఎం జగన్

కొట్టాలన్నారు. దేశంలోనే ఎన్నడూ లేనివిధంగా బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన నాయకుడు సీఎం జగన్ అని గుర్తుచేశారు. గత నాయకులు బలహీనవర్గాలను ఓటుబ్యాంకుగా చూస్తే, బలహీనవర్గాల ఎదుగుదల కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. సంప్రదాయ బద్ధమైన రాజకీయాలు చేసి లబ్ధి కోసం కాకుండా భావితరాల భవిష్యత్తు కోసం చూసే నాయకుడు సీఎం జగన్ అన్నారు. కొంతమంది చేయలేని పనులను ముఖ్యమంత్రి జగన్ చేస్తుంటే రాజకీయ శూన్యంతో ఆరోపణలు చేస్తూ, పిచ్చిరాతలు రాస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి దుష్ప్రచారాలను మనమంతా కలిసి తిప్పికొట్టాలన్నారు. బీసీల్లోని 139 కులాలకు గొప్ప అవకాశం కల్పించారని గుర్తుచేశారు. ఈ అవకాశం ఉపయోగించుకొని సామజికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సీఎం జగన్ ఆకాంక్షకు అనుగుణంగా పనిచేయాలని కోరుకుంటున్నానని సజ్జల తెలిపారు.

# తగ్గనున్న కోవిడ్ కిట్ల ధరలు!

*ముడిపదార్థాల దిగుమతిపై కస్టమ్స్ సుంకం మినహాయించిన కేంద్రం*

దిల్లీ: దేశంలో కరోనా వైరస్ విజృంభిస్తోన్న వేళ.. కొవిడ్ కిట్లతో పాటు కీలక ఔషధాల ధరలను తాత్కాలికంగా తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కొవిడ్ బాధితుల చికిత్సలో ఉపయోగించే కొన్ని రకాల ఔషధాల తయారీకి కావాల్సిన ముడిపదార్థాల (API) దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని మినహాయిస్తున్నట్లు వెల్లడించింది. వీటితోపాటు కొవిడ్ టెస్టు కిట్ల ముడిపదార్థాల దిగుమతిపై ఇది వర్తిస్తుందని పేర్కొంది. దీంతో బ్లాక్‌ఫంగస్ చికిత్సలో వాడే ఔషధంతోపాటు కొవిడ్ కిట్ల ధరలు మరికొన్ని రోజులపాటు తగ్గే అవకాశం ఉంది. కరోనా సెకండ్ వేవ్ ఉధృతి సమయంలో బ్లాక్‌ఫంగస్‌తో పాటు ఇతర కీలక ఔషధాల కొరత ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఔషధ తయారీకి కావాల్సిన ముడి పదార్థాల దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని తాత్కాలికంగా తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం DMPC, DMPG, HSPC, DSPG, ఎగ్‌లిసైథిన్, కొలెస్ట్రాల్ హెచ్‌పీతో పాటు కొవిడ్ కిట్ల తయారీలో వినియోగించే అమ్మోనియం థయోసైనేట్ వంటి ముడిపదార్థాల దిగుమతిపై కస్టమ్స్ సుంకాన్ని మినహాయించింది. ఏపీఐలపై ఆగస్టు 31వరకు, టెస్టు కిట్ ముడిపదార్థాలపై సెప్టెంబర్ 31 వరకూ ఈ మినహాయింపులు వర్తిస్తాయని ఆర్థికశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. కొవిడ్ కిట్లు, ఔషధాలు సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడింది.

ఇక కొవిడ్‌కు సంబంధించిన శానిటైజర్లు, పల్స్ ఆక్సీమీటర్లు, టెస్టింగ్ కిట్, శరీర ఉష్ణోగ్రత కొలిచే సాధనాలతో పాటు అంబులెన్సుల వంటి 18రకాల వస్తువుల రేట్లపై పన్నులను తగ్గిస్తున్నట్లు ఆర్థికశాఖకు చెందిన రెవెన్యూ విభాగం గత నెలలోనే ప్రకటించింది. యాంఫోటెరిసిన్‌పై ఉన్న 5శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించగా.. రెమ్‌డెసివిర్, హెపారిన్ వంటి ఔషధాలపై ఉన్న 12శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించింది.

ఇక అంబులెన్సులపై 28శాతం జీఎస్టీ ఉండగా.. వాటిని 12శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. తగ్గించిన ధరలు ఈ ఏడాది సెప్టెంబర్ 31వరకు అమలులో ఉంటాయని పేర్కొంది.

## పీఎంపాలెం లోనే యుపిహెచ్‌సిని నిర్మించాలి

మధురవాడ : పీఎం పాలెం రామాలయం వద్ద ఉన్నటువంటి అవంతి ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో గతంలో నిర్దేశింపబడిన స్థలంలో మాత్రమే యుపిహెచ్‌సిని నిర్మించాలని బిజెపి రాష్ట్ర నాయకులు కె ఎన్ పి చక్రవర్తి, తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవంతి ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం వల్ల సమీపంలోగల గాయత్రీ నగర్, ఆర్ హెచ్ కాలనీ, బక్కన్నపాలెం, పీఎం పాలెం, శంభువనిపాలెం ప్రాంతాల ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాలకు చెందినటువంటి ప్రజలందరూ ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే మధురవాడ లో ఉన్నటువంటి PHC కి వెళ్ళవలసి వస్తుంది, ఇప్పుడు ఈ ప్రాంగణంలో UPHC రావడం కారణంగా ఈ చుట్టుపక్కల ప్రాంతాల వారందరికీ సులభంగా మరియు 24 గంటలు ఉచిత వైద్య సదుపాయం ఏర్పాటు చేసినట్లు అవుతుంది కనుక ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని వైద్యశాలను ఇక్కడే నిర్మించాలని తెలుగుదేశం, జనసేన, బిజెపి వార్డు అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, జి సంతోష్ నాయుడు, ఎ సురేంద్ర కుమార్ డిమాండ్ చేసారు.

## ప్రపంచాన్ని వేగంగా చుట్టుముడుతోంది..

ఆరోగ్య కార్యకర్తలపై పడే ప్రభావాన్ని తప్పక దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. మరోపక్క కొన్ని పేద దేశాలు ఆరోగ్య కార్యకర్తలు, ముప్పు పొంచి ఉన్న వర్గాలకు టీకాలు అందించక ముందే.. ధనిక దేశాలు మిలియన్ల కొద్దీ బూస్టర్ డోసులకు ఆర్డర్లు ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. టీకా పంపిణీలోని అసమానతలపై ఆందోళన వ్యక్తం చేశారు.

## జర్నలిస్టులందరకి అక్రిడేషన్ లు మంజూరు చేయండి

**- నివాస స్థలాలు కేటాయించాలి**

**- కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు**



విశాఖపట్నం : జర్నలిస్టులకు తక్షణమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు కోరారు.జాతీయ జర్నలిస్టుల సంఘం పిలుప మేరకు ఏపివర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్లు సంయుక్తంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ను కలిసి జర్నలిస్టుల అక్రిడేషన్ ప్రక్రియ ను వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పించే అక్రిడేషన్లు మంజూరు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని చెప్పారు. విశాఖ జిల్లాలో కూడా ఈ ప్రక్రియను మరింత వేగవంతంగా చేయాలని కోరుతున్నామని అన్నారు. అంతేకాకుండా చిన్న , మధ్యతరహా పత్రికలకు , మాస పత్రికలకు జిఎస్ నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ఆయా అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన రీతిలో చర్యలు చేపట్టాలని కోరారు .అలాగే అర్హులైన జర్నలిస్టులకు నివాస స్థలాలు కేటాయించాలని , ఇతర ప్రభుత్వ పథకాల్లో జర్నలిస్టులకు భాగస్వామ్యం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యుజెఎఫ్ నగర అధ్యక్షుడు పి. నారాయణ్, ఏపి బ్రాడ్కాస్టింగ్ జర్నలిస్ట్ అస్సోసియేషన్ విశాఖపట్నం అధ్యక్షుడు ఈరోతి ఈశ్వరరావు, ఏపిడబ్ల్యుజెఎఫ్ కార్యవర్గ సభ్యులు

కే.మురళీకృష్ణ, ఏం వి రాజశేఖర్, సుజాత మూర్తి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో కన్నుల పండుగగా జగన్నాథ స్వామి ఉత్సవాలు

## తొలిరోజు మత్స్యఅవతారం అలంకరణలో జగన్నాథ స్వామి దర్శనం



చోడవరం : జగన్నాథ స్వామి వారి దశావతారాల ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని కేశవ స్వామి వారి ఉప ఆలయం లోని స్వామి వారు మంగళ వారం తొలి రోజున మత్స్యావతారం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం రామకృష్ణ ఆచార్యులు, సుదర్శనం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథ స్వామి వారికి విశేష అలంకరణ నిర్వహించి, ప్రత్యేక పూజలు జరిపి, అనంతరం భక్తులకు దర్శనాలు కల్పిం చారు. కరోనా నిబంధనలను పాటిస్తూ, పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. సాయంత్రం భక్తమండలి చే భజన కార్యక్రమం జరిపారు. చోడవరం పట్టణవాసులు తోపాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వాహణా ధికారి ఎస్.వి.వి.సత్యనారాయణ మూర్తి స్థానిక ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరుడు, ఆలయ గౌరవ అధ్యక్షులు పప్పల జయదేవ్, దేవ స్థానం చైర్మన్ అలమండ ఈశ్వరరావు, సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# జెసిఐ వాల్టెయిర్ మరియు జెసిఐ మధురవాడ మేగ్నెట్సు

# క్రీడాకారులకు బూట్లు పంపిణీ



విశాఖపట్నం : క్రీడలలో యువతను ప్రోత్సహించడానికి, ఈ రోజు ఎంవిపి మైదానంలో రోజువారీ కబడ్డి ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులకు 12జతల ప్రీమియం స్పోర్ట్ షూస్‌ను పంపిణీ చేయడం జరిగింది. జెసిఐ వాల్తేర్ అధ్యక్షుడు వినీత్ కుమార్ జైన్ గులలీచా మరియు జెసిఐ చార్టర్డ్ ప్రెసి డెంట్ రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరి గింది. జెసిఐ పూర్ జోన్ అధ్యక్షుడు ఎమ్ వేణుగోపాల్, శాటిలైట్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కెవి ఎస్ఎన్ రాజు, కార్యదర్శి పిడి రాజు గౌరవ అధ్యక్షుడు త్రినాధ్, రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి పిఎల్ కె మూర్తి, రోటరీ క్లబ్ పోర్ట్ సిటీ సభ్యుడు బి.విట్టల్ ప్రసాద్, ఎఎస్ రాజా గ్రౌండ్స్ కార్యదర్శి కె. నగేష్ కుమార్ మరియు జెసిఐ మెంబర్లు పాల్గొన్నారు. జెసిఐ పూర్వ జోన్ అధ్యక్షుడు ఎం.వేణు గోపాల్ మాట్లాడుతూ ఆటగాళ్లను ప్రోత్సహించడం మరియు వారికి షూస్ పంపిణీ చేయడం చాలా అభినందనీయమని ప్రశంసించారు. ఈ ప్రాజెక్టుకు హాజరైనందుకు మరియు పాల్గొన్నందుకు జెసి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# వీఆర్ఏల వేతనం పెంచాలి






అరకులోయ : వేతనాలు పెంచాలని విఆర్ఏలు మంగళవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు అధ్యక్షుడు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే వీఆర్ఏలకు వేతనం 21000 పెంచుతామని హామీ అమలు చేయాలన్నారు అర్హులైన వీఆర్ఏలకు విఆర్వోలు గాపదో న్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ ఏలు పాల్గొన్నారు.

# సింహాచలం భూముల అవకతవకలపై విచారణ





సింహాచలం : సింహాచలం భూములలో గత అధికారుల సమయంలో జరిగిన అక్రమాలు లావాదేవీల విషయమై ప్రత్యేక బృందం సింహాచలం చేరుకొని పలువురిని విచారించి రికార్డ్స్ పరిశీలన చేశారు. మంగళవారం ఉదయం మొదలై సాయంత్రం వరకు విచారణ జరిపారు.

ఈ కార్యక్రమంలో అర్జెసి భ్రమరాంబ, డిసి పుష్పవర్ధన్, అసిస్టెంట్ కమిషనర్లు శాంతి, అన్నపూర్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచాలని కోరుతూ...

## జోనల్ కమిషనర్ కి సిఐటియు వినతి పత్రం

భీమునిపట్నం : జీవీఎంసీ భీమిలి జోనల్ లో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచాలని కోరుతూ జోనల్ కమిషనర్ కి సిఐటియు వినతి పత్రం అందజేశారు. సిఐటియు నాయకులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరణ పెరిగిందని జనాభా కూడా పెరిగిందని కార్మికులపై పని భారం పడుతున్నది కార్మికులు పనిభారం యొక్క ఒత్తిడి పెరుగడం వలన పని కష్టమవుతున్నదనీ ఆరోగ్యం దెబ్బతింటుండదని పై అంశాన్ని సానుభూతితో పరిశీలించి విస్తరణ పెరిగిన జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులు నియమిం చాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి ఎస్ అప్పలనాయుడు భాగం లక్ష్మి జలగ డుగుల సురేష్ వెంకట్రావు కార్మికులు పాల్గొన్నారు.



# దిశ డిఐజికి అభినందన

## -ఏయూ పూర్వవిద్యార్థికి ఉన్నత పదవి రావడం పట్ల హర్షం

## -వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



దిశ డిఐజి రాజకుమారిని సత్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్సిటీ : దిశ డిఐజిగా పదోన్నతి పొందిన ఐపిఎస్ అధికారిణి బి.రాజకుమారిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం తన కార్యాలయంలో అభినందిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల బధ్రతకు ఏర్పాటు చేసిన దిశ చట్టం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. దీనికి డిఐజిగా పదోన్నతి పొంది బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా రాజకుమారిని అభినందించారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా దిశ చట్టం అమలు, మహిళా బధ్రతకు అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తూ పనిచేయాలన్నారు.

అన్ని జిల్లాలలో దిశ చట్టంపై విస్తృత అవగాహన కల్పించడం, మహిళల్లో భరోసా, బధ్రత భావన కలిగించడం ఎంతో అవసర మన్నారు. దీనికి ప్రత్యేక చైతన్య కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థికి ఉన్నత పదవి లభించడం పట్ల హర్షం వ్యక్త చేశారు. విశ్వవిద్యాలయం ప్రతిష్టను ఇను మడింపచేసే విధంగా పూర్వ విద్యార్థులు ఎదగడం గర్వ కారణమన్నారు. భవిష్యత్ తరానికి స్ఫూర్తిగా వీరు నిలుస్తా రన్నారు. ఈ సందర్భంగా రాజకుమారిని సత్కరించారు.

# మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుని కలిసిన పిబివిఎస్ఎన్ బుచ్చిరాజు



సబ్బవరం : మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పిబివిఎస్ఎన్ బుచ్చిరాజు మంగళ వారం కలిశారు. అలాగే గౌరవ నీయులు విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు, గౌరవనీయులు మాడుగుల తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు, అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు, పిబివిఎస్ఎన్. బుచ్చిరాజు మరియు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్ర టరీ పళ్ళ తాతారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్య క్రమంలో పెందుర్తి తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కరక దేవుడు, 95వవార్డు ఇంఛార్జ్ దాట్ల మధు, సబ్బవరం పార్టీ సెక్రటరీ కోరాడ శ్రీనివాస్ రావు, శివాజీ రాజు, ఎర్రనాయుడు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వం ప్రజలకు భారంగా మారింది

## - ఆవేదన వ్యక్త చేస్తున్న గిరిజన రైతులతో మాట్లాడుతున్నా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



హుకుంపేట : హుకుంపేట మండలం సంతరి పంచాయితీ గొందిపేట గ్రామస్తులతో పొలం పనులు చేస్తున్న రైతులతో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ రైతులతో ముఖాముఖి గా మాట్లాడరు ఈ సందర్భంగా రైతులు మాజీ మంత్రి దృష్టికి పలు సమస్యలు ఆవేదనతో ఈ ప్రభుత్వం ప్రజలకు భారంగా మారిందని నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెంచారని వంట నూనె,పప్పుదినుసులు, పెట్రోల్, డీజిల్ ధరలు బ్రతుకు భారంగా మారిందని రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం అయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమ గాలి కి వదిలి నిత్యావసర సరుకుల ఆకాశానికి అంటే విధంగా ధరలు పెంచారని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలలోకి తీసుకెళ్ళవలసిన బాధ్యత మీ అందరి మీదా ఉందనీ ప్రజల్లో ప్రజా వ్యతిరేకతను ఇంకో పక్క గిరిజన చట్టాలు హక్కులు పటిష్టంగా అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం విఫలం అయిందని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తులసీరావు, బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండ్డిబా సర్పంచ్, సత్యనారాయణ, కుమడ మాజీ సర్పంచ్ కుడా వెంకటరావు, కామయపెట మాజీ సర్పంచ్ కామే శ్వరరావు, కొట్నపల్లి మాజీ సర్పంచ్ వాసుదేవ్, మాజీ ఎంపీటీసీ సత్యవతి, మఠం ఎంపీటీసీ అభ్యర్థి శశి భూసన్, టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, శ్యామ్, రమా, సూర్యకాంతం, తదితరులు పాల్గొన్నారు.

# మేము ఉన్నాము కోవిడ్-19 సేవా సంఘం ద్వారా నిత్యావసరాలు పంపిణీ



కొయ్యూరు : కొయ్యూరు, నర్సీపట్నం మేము ఉన్నాము కోవిడ్-19 సేవా సంఘం 50 రోజులు పూర్తి చేసుకున్న సంద ర్భంగా నర్సీపట్నం ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ యూని యన్(పిఎల్‌టియు) ప్రైవేటు పాఠశాల యూనియన్ వారికి కొంత మంది ఉపాధ్యాయులు మేమున్నాము కోవిడ్ సేవా సంఘం చేస్తున్న సేవ కార్యక్రమాలు చేసి క్రియాశీల సభ్యులు అనిశెట్టి చిరంజీవి సంప్రదించి మీ సంఘం ద్వారా మాకు ఏమైనా సహాయం చేయగలరా అని అడగగా అనిశెట్టి చిరంజీవి, శ్రీలక్ష్మి దంపతులు వారి సొంత నిధులు రూ.45వేలు వెచ్చించి 25 మందికి 25 రకాల వస్తువులతో కూడిన నిత్యావసర సరుకులను లాయర్ సుకల ప్రహ్లాద అధ్యక్షతన మేమున్నాము కోవిడ్ సేవా సంఘం సమక్షంలో పంపిణీ చేశారు. దీంతో అనిశెట్టి చిరంజీవి, శ్రీలక్ష్మి దంపతులను ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు కురుజు శ్రీనబాబు, సాంబమస్టార్, ఎం.దారబాబుమాస్టార్, సురబోయిన శ్రావణ్‌కుమార్, తోటలూరు శివ, దిబ్బానాని, అప్పన్న ఆనంద్, రాజా పాల్గొన్నారు.

విజయభాను

## సంపాదకీయం

### తరుణీ తరుణం

'పలుకే బంగారమాయె, పిలిచిన పలుకవేమి..' అంటూ రాముడిని తలుచుకొని బాధపడతాడు భక్త రామదాసు. పలుకు బంగారమైందీ అంటే అత్యంత విలువైందిగా మారిపోయిందని! భారతీయులకు బంగారమంటే మోజు. ప్రత్యేకించి మహిళలు బంగారమంటే మురిసిపోతారు. అందుకేనేమో సీతమ్మ తల్లికి రామదాసు ఆభరణాలు చేయించాడు. 'సీతమ్మకు చేయిస్తిని చింతాకు పతకము రామచంద్రా, ఆ పతకానికి పట్టె పదివేల వరహాలు రామచంద్రా' అని చెప్పుకొంటాడు. ఒకప్పుడు పురుషులు కూడా ఆభరణాలు ధరించేవారు. ఒంటినిండా నగలు ధరించడం పూర్వకాలంలో సాధారణం. ఇప్పుడిప్పుడు పురుషులు మళ్ళీ ఒకటి అరా ఆభరణాలు ధరించినా నగలంటే మహిళలకే ఎక్కువ ఇష్టం. ఇప్పుడు బ్యాంకు ఖాతాలు వచ్చాయి కానీ, ఒకప్పుడు ఉంగరాలు, దండ కడియాలు ఉంటే వృద్ధాప్యంలో భద్రత ఉన్నట్టు.

ఒంటినిండా ఎన్ని రకాల ఆభరణాలు ధరించేవారో భాగవతంలో పోతన వర్ణన చూస్తే అర్థమవుతుంది. 'రవి బింబం బుపమింప బాత్రమగు ఛత్రంబై, శిరోరత్నమై/ శ్రవణాలంకృతియై గళాభరణమై సౌవర్ణ కేయూరమై/ ఛవిమత్కంకణమై కటిస్థలి నుదంచ ద్ఘంటయై నూపుర/ ప్రవరంబై పదపీఠమై వటుడు దా బ్రహ్మాండమున్ నిండుచోన్' అంటూ వామనుడు ఇంతింతై పెరిగే కొద్దీ సూర్యుడు అతడికి ఏయే ఆభరణాల మాదిరిగా కనిపించాడో వర్ణించాడు. మొదట శిరోమణిగా, మకర కుండలంగా, కంఠాభరణంగా, భుజకీర్తిగా, కంకణంగా, మొలలో గంటగా, కాలి అందెగా సూర్యుడు భాసిల్లాడట! ఉత్తరాదిలో మగువల నిండైన అలంకారాన్ని 'సోలా శృంగార్' అంటారు. పాపిటలో సింధూరం, బొట్టు, కాటుక, మైదాకు, పారాణి మినహాయిస్తే మిగతా అలంకారాలన్నీ ఆభరణాలే. పట్టా గొలుసులు, మట్టెలు వెండివి, మిగతావన్నీ బంగారువే. ముక్కు పుడక, చెవి పోగులు, కంఠాభరణం, కంకణాలు, గాజులు, వడ్డాణం మొదలైనవన్నీ సహజ సౌందర్యాన్ని మరింత మెరిపిస్తాయి. దుద్దులు, లోలాకులు, గున్నాలు.. ఒక్కో ఆభరణంలో ఎన్నో వైవిధ్యాలు!

కరోనా హెచ్చుతగ్గుల మాటెలా ఉన్నా, గతేడాది ఆగస్టులో శిఖర స్థాయికి చేరుకున్న బంగారం ధర దక్షిణం వైపుగా జారుకుంటూ వస్తున్నది. తాజా బడ్జెట్‌లో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ దిగుమతి సుంకాన్ని తగ్గించి ఆడపడచులకు ఆనందాన్ని పంచారు. బంగారం హెచ్చుతగ్గులకు అంతర్జాతీయ స్థాయిలో చాలా కారణాలుంటాయి. ఇతర కరెన్సీలతో పోలిస్తే, డాలర్ బలపడినప్పుడల్లా బంగారం డీలా పడుతుంది. ఇప్పుడు అమెరికాలో డాలర్‌తోపాటు, బాండ్ లాభాలు కూడా ప్రభావం చూపుతున్నాయి. ఈక్విటీలపై జనం మోజు పెరిగింది. ఈ కారణాలన్నీ బంగారం ధర తగ్గడానికి కారణమంటున్నారు. బంగారంలో మదుపు చేసిన పెద్ద మనుషులకు ఇది బాధ కలిగించవచ్చు. కానీ స్వర్ణం ధర తగ్గడం మహిళలకు సంతోషకరమే కదా! కారణాలు ఏవైనా తరుణులకు ఇది మంచి తరుణం!

## శ్రీశ్రీ పరదేశమ్మ అమ్మవారిని దర్శించుకున్న కె.కె.రాజు



అక్కయ్యపాలెం : ఆషాఢమాసం సందర్భంగా తాటిచెట్లపాలెం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పరదేశమ్మ అమ్మవారిని . "శాకాంబరీ" అవతారంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సంధ్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అనిల్ భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కె.కె.రాజుని శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రతిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి ,ఆలయ గౌరవ అధ్యక్షులు సదరం నూకరాజు ,ఆలయ అధ్యక్షులు ఆళ్ళ శ్రీను, ఆళ్ల శివగణేష్ ,సెక్రటరీ జీ ఆర్ కే .రాజు ,ఆడిటర్ యెడ్ల శ్రీనివాస్ రెడ్డి ,క్యాషియర్ ఫణికుమర్ , సీరం తాతాజి , బీసీ డైరెక్టర్ ప్రసాద్ , గాలి ప్రసాద్ , ఆలయ అర్చకులు అనిల్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక వ్యాపారవేత్తలకు ఆహ్వానం

### మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాసరావు

శ్రీకాకుళం : ప్రధానమంత్రి మత్స్యశాఖ సంపద యోజన పథకం(2020-21) క్రింద చేపల తలసరి వినియోగం పెంపొందించేందుకు వివిధ యూనిట్ల స్థాపనకై జిల్లాలోని ఔత్సాహిక వ్యాపారవేత్తల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి.కె.శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన జారీచేసారు. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన క్రింద లైవ్ ఫిష్, ఫ్రెష్ ఫిష్, రొయ్యలు, మేరినేటేడ్ అండ్ కుక్డ్ ప్రోడక్ట్స్ రిటైల్ అమ్మకం, స్నాక్స్, ఇన్ స్టంట్ కుకింగ్ పుడ్స్ తయారీ, ఆన్ లైన్ ద్వారా విక్రయాలు, వివిధ రకాల రిటైల్ యూనిట్ల ఏర్పాటు, నిర్వహణ కొరకు ఆసక్తి గల వ్యాపారవేత్తలు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. 2020-21జిల్లాలో చేపల ఉత్పత్తి 1,68,870 టన్నులు కాగా, 2021-22 సం.నకు 1,70,896 టన్నులు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని అన్నారు. జిల్లాలో చేపల తలసరి వినియోగం పెంచి, వివిధ రకాల చేపల ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం వివిధ పథకాలను అమలుచేస్తుందని చెప్పారు. శ్రీకాకుళం నగర కేంద్రంగా రూ.1.27 కోట్లతో ఒక ఆక్వాహబ్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, క్రమేపీ ప్రతి నియోజకవర్గంలో ఒక హబ్ చొప్పున ఏర్పాటుచేయుటకు ప్రతిపాదించడమైందని తెలిపారు. శ్రీకాకుళం పట్టణం లో అక్వా హబ్ కేంద్రంగా శ్రీకాకుళం మరియు ఆమదలవలస మున్సిపాలిటీలు మరియు శ్రీకాకుళం ఆమదాలవలస రూరల్ మండలాలు ఎచ్చెర్ల , గార, నరసన్నపేట, పోలాకి, పొందూరు గ్రామ సచివాలయాలు వెరశి మొత్తం 224 ఉండగా 77 సచివాలయాలు నుంచి మాత్రమే మినీ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ ల కొరకు ధరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలు తమ వార్డు లేదా గ్రామ వాలంటీర్ ను సంప్రదించాలని అన్నారు. అలాగే పట్టణ వార్డు,గ్రామ సచివాలయాలు వెరశి 147 సచివాలయాల నుండి దరఖాస్తులు కోరినట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. రూ.50 లక్షల వ్యయంతో జిల్లాలో ఒక వాల్యూ యాడెడ్ యూనిట్, రూ.20లక్షలతో లైవ్ ఫిష్ వెండింగ్ యూనిట్లను ఐదింటిని, రూ.10 లక్షల వ్యయంతో 10 ఫిష్ కియోస్క్ యూనిట్లను, రూ.4 లక్షల వ్యయంతో 10 ఈ-వెహికల్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. వీటితో పాటు శ్రీకాకుళం జిల్లాలో ఒక్కొక్కటి రూ. 1.25 లక్షలతో మినీ ఫిష్ వెండింగ్ రిటైల్ యూనిట్లను ఏర్పాటుచేయుటకు ప్రతిపాదించగా ప్రస్తుతం 100 యూనిట్లు మంజూరుకాబడ్డాయని, 2022 నాటికి 300 యూనిట్లను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించినట్లు ఆయన చెప్పారు. పై యూనిట్ల స్థాపనకు బి.సి జనరల్ కేటగిరికి 40 శాతం, ఎస్.సి, ఎస్.టి, ఉమెన్ కేటగిరీలు 60 శాతం వరకు సబ్సిడీ పొందే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేసారు. దరఖాస్తు చేసుకునేవారు https://ematsyakar.com/efisher/retailunits వెబ్ సైటును లేదా 94408 14719, 83090 54784, 93460 07766 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని ఆ ప్రకటనలో వివరించారు.

## కవి సమయం

### అనర్హులకు అందలమివ్వరాదు

ఒక పని చెయ్యాలంటే ఆ పని చేసేవారికి దానిని పూర్తి చేసే శక్తిసామర్థ్యాలు వుండాలి. అంటే వారు ఆ పని చెయ్యడానికి అర్హులైయుండాలి. ప్రతి ఉద్యోగానికీ ఒక అర్హతను నిర్ణయిస్తారు. కాబట్టి వారు ఆ ఉద్యోగానికి సరిపోతారో లేదో, పని సరిగ్గా చెయ్యగలరా అనేవి పరీక్షించి వారికి ఆ ఉద్యోగం కేటాయిస్తారు. కానీ ఏం చేస్తాడో తెలియకుండా పొందే ఉద్యేగమే రాజకీయ పదవులు, ఒక ప్రజా ప్రతినిధిని మనం ఎన్నుకుంటే అతను ఏం చేస్తాడో తెలియదు. కాబట్టి మనం రాజకీయ నాయకులను ఎన్నుకునేటప్పుడు వారి అర్హతలను గుణగణాలను పరిశీలించి ఎన్నుకోవాలి. కానీ నేడు అధికారంలో, చట్టసభలలో ఉన్న వారిలో సగానికి సగం మంది నేరచరిత్ర కలిగిన వారే. వారు చట్టసభలో కూర్చున్నా తమ సహజ గుణాన్ని వీడకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అటువంటి అనర్హులను అందలమెక్కిస్తే మన దేశప్రగతి ప్రశ్నార్థకంగా మారుతుంది. వారు పంచే డబ్బుకీ, పోసే మద్యానికి తలొగ్గి ఓటు వేస్తే అయిదు సంవత్సరాల పాటు వారు మనతో చెలగాటమాడతారు. కాబట్టి మంచివారిని రాజకీయాలలో ప్రోత్సహించాలి. అనర్హులకు అందలమివ్వరాదని ఓ శతకకవి ఇలా వ్రాశాడు.

'కనకపు సింహాసనమున
శునకము గూర్చుండబెట్టి శుభలగ్నమునన్
వొనరగ చట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ'

కవితా రచన:
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : ఆషాడం; తిథి : తదియ ఉ.7.05; మఖ రా.3.13; వ.మ.3.03ల 4.40.

బుధవారం 14-07-2021

**మేషం** : మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. **వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. **కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. **తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. **వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. **ధనుస్సు** : స్త్రీలకు అలం కరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు. **మకరం** :గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నా లలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చు కోకండి. **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. **మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.




## మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత శిరీష....

**శ్రీకాకుళం** : రాకెట్ ద్వారా అంతరిక్ష యాత్ర విజయవంతం గా పూర్తిచేసిన తెలుగు తేజం బండ్ల శిరీష మహిళా లోకానికి స్ఫూర్తి ప్రధాత గా నిలిచి,ప్రపంచ దేశాల్లో భారతదేశ గౌరవాన్ని,ఔన్నిత్యాన్ని చాటిచెప్పారని శ్రీకాకుళం జిల్లా సమాచార పౌరసంబంధాలు శాఖ సహాయ సంచాలకులు లోచర్ల రమేష్ అన్నారు.మంగళవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఆశా దీపికా ఫౌండేషన్ మరియు స్టార్ వాకర్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన బండ్ల శిరీష అభినందన ర్యాలీ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆడది అబల కాదు సబల అని నిరూపించి..పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో మహిళలు దూసికిపోతారు అని చెప్పటానికి శిరీష రోదసీ యాత్ర విజయవంతం గా నిర్వహణ ఒక ఉదాహరణ అని అన్నారు.రోదసీ లోకి వెళ్లి తిరిగి వొచ్చిన రెండో మహిళ బండ్ల శిరీష అని రమేష్ అన్నారు.

# గోవుల్లు తెల్లన..
# గోధూళి ఎర్రన..

## సంకీర్తన



### ఆవులోని ఔషధ గుణగణాలు


అటామిక్ రేడియేషన్ నుంచి రక్షణ పొందగల సర్వాధిక శక్తి ఆవు పాలలో వుందని రష్యా శాస్త్రవెత్త శిరోవిచ్ ఆనాడే గుర్తించాడు. పారవేసిన పదార్థాలు ఆవులు తిన్నప్పటికీ వాటి పాలు స్వచ్ఛమైనవిగా ఉంటాయి.

ఇండ్లల్లో వాకిళ్లను ఆవుపేడతో అలికితే వారు రేడియో ధార్మిక కిరణాల నుంచి సురక్షితంగా ఉంటారు. పాలు తాగితే హృదయ సంబంధరోగాలు దూరమవుతాయి. అదేవిధంగా శరీరంలోని చురుకు దనాన్ని కలిగిస్తాయి.

జ్ఞాపకశక్తికి ఆవు శ్రేష్ఠమైనది. ఆవు నెయ్యిని వేడి చేస్తే దానివల్ల వచ్చే పొగ వాతావరణ కాలుష్య రహితం చేస్తుంది. నెయ్యితో యజ్ఞయాగాదులు నిర్వహిస్తే రేడియో ధార్మిక కిరణాల నుంచి రక్షణ అభిస్తుంది.

ఆవు దాని సంతతి వినిపించే శబ్దాలతో మానవుల్లోని మానసిక వికారాలు నిర్మూలమవు తాయి. ఆవు పేడలో కలరా వ్యాధిలోని క్రిములను నాశనం చేయగల లక్షణాలు ఉన్నాయని ప్రముఖ వైద్యులు పరిశోధనలో తెలిపారు. క్షయ రోగులను కొద్ది రోజులు గోశాలలో ఉంచితే ఆవు పేడ, ఆవు మూత్రం యొక్క వాసనలకు క్షయ రోగం నాశనమవుతుంది. ఒక తులం నెయ్యితో యజ్ఞం నిర్వహిస్తే ఒక టన్ను ఆక్సిజన్ పెరుగుతుంది.

పశువధశాలల వల్ల భూకంపాలు సంభవిస్తా యని పూర్వీకులు పేర్కొన్నారు.



### పరవాడలో ఘనంగా

# 'గండి' జన్మదిన వేడుకలు



పరవాడ : మండల కేంద్రమైన పరవాడ వైసిపి నాయకులు,9వ వార్డు మెంబర్ అయిన గండి ఈశ్వరావు జన్మదిన వేడుకులు మంగళవారము స్థానిక వైసిపి పార్టి కార్యలయంలో ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ హజరై కేక్ కట్ చేసి తినిపించారు. అనంతరము అయనకు శాసనసభ్యులు అన్నంరెడ్డీ అదీప్ రాజ్ తో పాటు వైసీపీ సిఇసి సభ్యులు పైల శ్రీనువాసు రావు, వైసీపీ జిల్లా ప్రదానకార్యదర్శి చుక్కరాము నాయుడు, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ఉపసర్పంచ్ బండారు రామా రావు, వెన్నలపాలెం ఉపసర్పంచ్ వెన్నల సన్యాశి రావు, వార్డు మెంబర్ పోతల అప్పల నాయుడు వైసీపీ నాయకులు రెడ్డి శ్రీనువాసు రావు, చీపురు పల్లి సన్యాశిరావు,పెదముషిడీవాడ ఎంపిటిసి అభ్యర్థి నందవరపు శ్రీనువాస్ కలవలపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అధికారులు సహకరించడం లేదు

### పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అల్లు రామునాయుడు



మాకవరపాలెం : మండలంలో సర్పంచ్ ఎన్నికల అనంతరం సర్పంచ్‌లకు సమావేశం ఏర్పాటు చేసి భవన నిర్మాణ పనులను సర్పంచ్‌లు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులు సూచించారని, ప్రస్తుతం తాము కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేదని చెప్పడం ఎంత వరకు సమంజసమని మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు అన్నారు. ప్రస్తుం ఉన్న కాంట్రాక్టర్లకు తమ సహకారం ఉంటుందని, ఇప్పటి వరకు జరిగిన పనుల వివరాలను, చెల్లించిన బిల్లులు, చెల్లించాల్సిన బిల్లుల వివరాలను తెలియజేయాలని కోరారు. అదే విధంగా శెట్టిపాలెంలో మూడు నెలలుగా 300 బస్తాల సిమెంట్ ప్రభుత్వం మంజూరు చేసినా ఇప్పటి వరకు పనులు చేయకుండా నిల్వ ఉంచారని పాడైన సిమెంట్‌కు బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. మండలంలో అనేక పంచాయతీల్లో ఈ పరిస్థితి ఉందన్నారు. కొంత మంది పంచాయతీ భవనాలను కావాలనే తాత్సారం చేసి పూర్తి స్థాయిలో నిర్మాణాలు చేపట్టడం లేదన్నారు. జెడ్. గంగవరం పంచాయతీలో సర్పంచ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించగా ఇంజనీరింగ్ అధికారులు మార్కింగ్ ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. టీడీపీ సర్పంచ్‌లుగా గెలిచిన పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయించినా ఇంజనీరింగ్ అధికారులు తమకు సహకరించడం లేదంటూ ఆరోపించారు. పాపయ్యపాలెంలో గతంలో పనులు అప్ప గించిన కాంట్రాక్టర్ వెల్‌నెస్ సెంటర్ నిర్మాణం చేపట్టలేనని చెప్పారని, ఆ భవనాన్ని ఎవరితో కట్టించాలని ప్రశ్నించారు. అదే విధంగా నిర్మా ణంలో ఉన్న భవనాలు కాకుండా ప్రారంభం కాని భవనాలను సర్పంచ్‌లే నిర్మాణం చేపట్టేలా ఆదేశించాలని డిఎల్‌పిఒ శిరీషారాణిని కోరారు.

# రైతు భరోసా చైతన్య యాత్రలు




అచ్యుతాపురం : రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా చైతన్య యాత్రలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహయవ్యవసాయ సంచాలకులు జి మాణిక్య మాంబ అన్నారు. మంగళవారం మండలంలో వెదురువాడ, దుప్పితూరు గ్రామాలలో రైతు భరోసా చైతన్య యాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విత్తనం నుండి విక్రయం వరకు రైతులకు అవసరమైన సేవలన్నీ రైతు భరోసా కేంద్రాలను రైతులు ఉపయోగించు కోవాలన్నారు.

ఈ కార్యమ్రమంలో వ్యవసాయాధికారి పి.రంగా చారి, విస్తరణాధికారి కె.బి.సూర్య నారాయణ, సర్పంచ్ లు గొర్లె నూకారాజు, కొయ్య శ్రీను, మడక వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



దేవరాపల్లి : రైతుల సంక్షేమమే ధ్యేయం గా సీఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని తెనుగుపూడి పంచాయతీ ఉపసర్పంచ్ కాటిపాం పెదనాయుడు అన్నారు. మండలం లోని తెనుగుపూడి పంచాయితిలో మంగళవారం వైఎస్సార్ రైతు భరోసా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎమ్. వి.ఎస్.చలం మాట్లాడుతూ, రైతుల సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రభుత్వం రైతు భరోసా చైతన్య యాత్రను చేపట్టిందన్నారు. ప్రతి రైతు సంక్షేమ పథకాలు సకాలంలో అందజేసేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. విత్తనాలు, ఎరువులు, మందులు, రైతు భరోసా కేంద్రం లో అందుబాటులో ఉంచుతుందని చెప్పారు. రైతులు ఎరువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్ళనవసరం ఉండదన్నారు. అనంతరం విత్తన శుద్ధి కార్యక్రమం పై రైతులకు అవగాహన కలుగజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి. ఎస్.నళిని, సచివాలయ సిబ్బంది, వలెంటర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డిని

### పలు సమస్యల మీద కలిసిన

### పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి





పాడేరు : పాడేరు నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గారు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ బోర్డు సభ్యులు శ్రీ డాక్టర్ తమర్భ నర్సింగరావు , గౌరవ రాజ్యసభ సభ్యులు మరియు వై.ఎస్సార్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులైన....

వి.విజయ సాయి రెడ్డి వారిని కలిసి అరుకు నుండి భద్రా చలం వరకు, మరియు అరకు నుండి నర్సీ పట్నం వరకు వయా పాడేరు మీదుగా రెండు రైల్వే లైనుల కొరకు, పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో సెల్ టవర్స్ నిర్మాణం కొరకు మరియు పాడేరు జిల్లా ఆసుపత్రి నందు గైనకాలజిస్ట్, ఎన్నిషనిస్ట్, పీడియాట్రీషణ్, ఆర్తోపిడిక్ వైద్యుల నియామకం కోసం మరియు గిరిజన ప్రాంతంలో గల పలు సమస్యలపై తెలియపరచడమైనది మరియు గౌరవ పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస రావు గారిని కలిసి పర్యాటక అభివృద్ధి కోసం చేపట్ట వలసిన చర్యల గురించి తెలియజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

### ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న

## 29వవార్డు కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం జివియంసిపరిధిలో ఉన్న స్లమ్స్ ని పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి ప్రజల తాలూకా వివరాలను సచివాలయ సెక్రెటరీలు, వాలంటరీలు, ఆర్‌పీలు సేకరించడం జరిగింది. పలు ప్రాంతాల్లో ప్రజలు సర్వేలకు సహకరించకపోతే వెంటనే ఉరికిటి నారాయణ రావు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వెంటనే ప్రజలు వద్దకు వచ్చి వారి తాలూకా సందేశలకు, అనుమానా లను, నివృత్తి చేసి ప్రభుత్వం ఏ ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిందో వారికి వివరించడం జరిగింది. అలాగే కరోనా విపత్తు సమయంలో ఆగని సంక్షేమ ఫలాలు జగనన్న గోరుముద్ద లో భాగంగా 29వ వార్డ్ లో వున్న దొండబజార్ ఎంవిడి హై స్కూల్లో పిల్లలకు కందిపప్పు, బియ్యం పంపిణీలో(డ్రై రేషన్) పాల్గొన్న వైస్సార్సీపీ 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పిల్లలకు ఇలాంటి కరోన విపత్తు సమయం కూడా ప్రజల అభ్యుదయానికి ఉపయోగపడే సంక్షేమ పథకాల విషయంలో రాజీపడకుండా ఉండాలని జగనన్న గోరుముద్ద అయితేనేమి, జగనన్న వసతి దీవెన, అమ్మ ఒడి పథకాలు అందిస్తూ మంగళవారం జగనన్న గోరుముద్దలో భాగంగా పిల్లలకు 6 కిలోల కందిపప్పు, 2 కేజీ బియ్యం పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉంది అని ఆయన తెలిపారు.

ఆలాగే వార్డ్ లో తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్య లను అధికారులతో మాట్లాడి సమస్యను పునరుద్ధరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపకులు, వార్డ్ నాయకులు కండిపల్లి సతీష్ కుమార్, చోల్లంగి శేఖర్, పల్లా రాధాలక్ష్మి, ఒమ్మి కిషోర్, బులెట్ రవి, మూర్తి, ఉమ మహేష్, సింగంపల్లి కొండ, వెంకటరావు, ప్రసాద్,పిల్ల గోవింద్, పల్లా రాజు మరియు విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటల నమోదు కోసం ఆర్‌బియుడిపి ఏర్పాటు

### మాకవరపాలెం మండల వ్యవసాయాధికారి చిరంజీవి



మాట్లాడుతున్న వ్యవసాయశాఖ అధికారి చిరంజీవి

మాకవరపాలెం : పంటల నమోదు విషయంలో ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం రైతు భరోసా యునైటెడ్ డిజిటల్ ప్లాట్‌ఫాం(ఆర్‌బియుడిపి)ని ఏర్పాటు చేసిందని మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. మంగళవారం మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారం గ్రామాల్లో రైతు భరోసా చైతన్య యాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఒ మాట్లాడుతూ వాస్తవ సాగుదారులకు మేలు కలిగే విధంగా ఈ ఖరీప్ నుంచి పంటల నమోదు(ఈ క్రాప్ బుకింగ్) వలన పంటను అమ్ముకోవడానికే పరిమితం చేయకుండా సాగు ఉత్పాదకాలు, పంట రుణాలు, సున్నా వడ్డీ, పెట్టుబడి రాయితీ, పంటల బీమా, పంట నష్టపరిహారం వంటివి లబ్ధిపొందటానికి అర్హత కల్పించడం జరుగుతుందన్నారు. దీని కోసం రైతులు తమ పొలంలో నాట్లు వేసిన వారంలోపు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి తాము ఎంత విస్తీర్ణంలో ఏయే పంటలు సాగు చేసుకున్నామనే వివరాలు వీఎఎ, విహెచ్‌ఎ ఎంపిఇఒల ద్వారా నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు తమ ఆధార్, భూమి గుర్తింపు పత్రాలు(పట్టాదారు పాసు పుస్తకం) లేదా కౌలుకార్డు(సిసిఆర్‌సి కార్డు), బ్యాంక్ ఖాతా, ఫోన్ నెంబర్ వివరాలను తీసుకువెళ్లాలన్నారు. ఆధార్ డేటా బేస్‌తో అనుసంధానించిన ఆర్‌బియుడిపిలో ఈ వివరాలు అన్ని నమోదు చేయడం జరుగు తుందన్నారు. తర్వాత వీఎఎ, విహెచ్‌ఎ సంబంధిత పొలాలకు వెళ్లి పరిశీలించి పొలం ఫొటో తీసి అప్‌లోడ్ చేయడం జరుగుతుం దన్నారు. కావున ప్రతీ రైతు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విఆర్‌ఎలకు కనీస వేతనాలు అమలు చేయాలి

గొలుగొండ : విఆర్‌ఎలకు కనీస వేతనం 21వేలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు డిమాండ్ చేశారు. గొలుగొండ మండలంలో విఆర్‌ఎలు చేస్తున్న నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గని మాట్లాడారు. అనేక ఏళ్ళగా ప్రజలకు సేవలు అందించే విఆర్ ఎలకు కనీస వేతనం 21వేలు అందించాలన్నారు. నామినీ విఆర్‌ఎలను రెగ్యులర్ చేయా లన్నారు. అర్హులకు ఎప్పటికప్పుడు ప్రమోషన్లు ఇవ్వకపోవడతో తీవ్రంగా ఇబ్బందులు పడు తున్నారన్నారు. కావున ప్రభుత్వం విఆర్‌ఎ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశాం.



## ఎంజీఎన్‌ఆర్‌ఈజీయస్ పెండింగ్ బిల్లులు

### వెంటనే చెల్లించాలి



భీమునిపట్నం: గత ప్రభుత్వం లో భీమిలి నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి పనులు యొక్క పెండింగ్ బిల్లులు సుమారు 7.35 కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని భీమిలి నియోజక వర్గ టిడిపి ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలు అవుతున్న కక్ష సాధింపు గా బిల్లు ఇవ్వడం లేదని .ఈ విషయం పై టిడిపి ఏప్రిల్ నెలలో రైట్ పిటిషన్ హైకోర్టు లో వేయగా హైకోర్టు ఐదు లక్షల లోపు బిల్లులు వెంటనే చెల్లించమని ఆర్డర్ ఇచ్చారు అయినప్పటికీ వై సి పీ ప్రభుత్వం స్పందించకుండా వైసిపి నాయుకులు చేసిన క్రొత్త పనులకు బిల్లులు చెల్లించారు. కానీ పాత బిల్లులు హై కోర్టు ఆర్డర్ ఇచ్చినా చెల్లించక పోవడం వల్ల సుమారు 70 కుటుంబాలు ఆర్థిక సంక్షో భం లో పడి ఆత్మ హత్యలు చేసుకొనే పరిస్థితి ఉంది కావున వెంటనే ప్రభుత్వం మొత్తం బిల్లులు చెల్లించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరాడ రాజబాబు డిమాండ్ చేశారు.

### రంగూరి కన్నారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## ఆర్మీ సెలెక్షన్ కు వెళ్ళే యువతకు ఉచిత డెంటల్ చెకప్

భీమునిపట్నం : రంగూరి కన్నారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్మీ సెలెక్షన్ కు వెళ్ళే యువతకు ఉచిత డెంటల్ చెకప్ క్యాంపు మాజీ సైనికులు మేన్ రెడ్డి ఆధ్వర్యంలో భీమిలి , తగరపువలస ప్రాంత యువతకు కొంత కాలంగా ఉచితంగా ఆర్మీ సెలెక్షన్ కు ట్రైనింగ్ ఇస్తున్నారు. వీరికి మంగళవారం తగరపువలసలో ఉన్న ఐసిఐసిఐ ఎటిఎం ప్రక్కన గల ఎస్ ఆర్ ఎల్ డెంటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ దగ్గర డా.రంగూరి గణేష్ కన్నా పర్యవేక్షణలో ఉచితంగా డెంటల్ చెకప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ కన్నా మాట్లాడుతూ ఆర్మీ సెలెక్షన్ కు ఆసక్తి చూపించే యువతకు దంతాలు రోజు కు రెండు సార్లు శుభ్రం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మేన్ రెడ్డి ( మాజీ సైనికులు) వుయ్ కేర్ యు ప్రతినిధి వెంపాడ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న ఎస్.కోట ఎమ్మెల్యే



సింహాచలం : శ్రీవరాహలక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవాం ఎస్ కోట ఎమ్మెల్యే కె. శ్రీనివాసరావు దర్శించు కున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా పూజలు చేశారు. ఆయనకు ఆలయ అధికారులు దర్శన భాగ్యం కల్పించివేద ఆశీర్వాదం అందించారు. పుట్టినరోజు నాడు ఆ స్వామివారిని దర్శించుకోం తన పూర్వజన్మ సుకృతమని ఎమ్మెల్యే అన్నారు.

## 32 ఆక్సిజన్ యంత్రాలు అందజేత



విశాఖపట్నం : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఐఆర్‌సీఎస్ విశాఖపట్నం జిల్లా ప్రెసిడెంట్ మరియు కలెక్టర్ వి.వినయచంద్, ఐఎఎస్ వారి చేతుల మీదుగా ఏఏపిఐ (అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్) వారి సౌజన్యంతో ఐఆర్‌సీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ వారు అందించిన 32 ఆక్సిజన్ యంత్రాలను ఆంధ్ర మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌కి ఐఆర్‌సీఎస్ ఛైర్మన్ డాక్టర్ వై.శివనాగేంద్ర రెడ్డి అందచేయడమైనది.

ఈ సందర్భంగా...

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి కారణంగా సరిగా ఊపిరి అందక బాధపడు తున్న వారికి ఈ ఆక్సిజన్ యంత్రాలను రెడ్ క్రాస్ సొసైటీ అతి తక్కువ అద్దెకు అందచేస్తున్నదన్నారు. అత్యవసరమైన వారు డాక్టర్ సలహా మేరకు ఒకటి రెండు వారాల పాటు ఈ ఆక్సిజన్ యంత్రాలను పొందవచ్చునని రెడ్ క్రాస్ ఛైర్మన్ తెలిపారు.

# వినియోగదారుల హక్కులకు భంగం కలిగితే న్యాయం కోసం కన్స్యూమర్ కమిషన్ ను ఆశ్రయించవచ్చు

- వినియోగదారుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వికాస్ పాండే



విశాఖపట్నం : వినియోగదారుల హక్కులకు భంగం కలిగితే న్యాయం కోసం కన్స్యూమర్ కమిషన్ ను ఆశ్రయించవచ్చని వినియోగదారుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వికాస్ పాండే తెలిపారు. మంగళవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వియోగ దారుడు ఏ వస్తువు కొనుగోలు చేసిన తప్పకుండా బిల్ తీసుకోవాలని చెప్పారు. వినియోగదారుల హక్కుల కు భంగం కలిగినప్పుడు మోసపోయేటప్పుడు గాని, లేదా నాణ్యత లోపించుటప్పుడు లేదా ఎమ్.ఆర్.పి కన్నా అధిక ధరలు తీసుకుంటే వినియోగదారుల కమిషన్ లో న్యాయం కోసం ప్రయత్నం చేయవచ్చని చెప్పారు. నేడు విశాఖలో భవన నిర్మాణంలో భారీ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. ఇల్లు నిర్మాణం కొరకు అనేక ముడిసరుకులు కొనుగోలు చేసే సమయంలో కొన్ని సందర్భాల్లో తూనికలు కొలతలు లో గాని లేదా రేటు లో గాని మోసం జరుగుతుందని చెప్పారు.ఇటీవల ఓ వినియోగదారుడు ఫ్లోరింగ్ టైల్స్ కొనుగోలు చేసటప్పుడు టైల్స్ బాక్స్ లో నమోదు చేసిన గరిష్ట రిటైల్ కంటే ఎక్కువ గా బిల్లు చేసి వినియోగదారుడు నుండి అదనంగా వసూలు చేశారని తెలిపారు. వినియోగ దారుడు ఇచ్చిన పిర్యాదు మేరకు విశాఖపట్నం జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ 1 లో కేసు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వినియోగ దారులు తమ హక్కులకు భంగం వాటిల్లినప్పుడు తమ సంస్థను సంప్రదిస్తే తగు సలహాలు, సహకారం చేస్తామని అన్నారు. డిస్కౌంట్ పేర్లతో వినియోగదారులను మోసం చేస్తున్న వ్యాపారులు ధర ఒకటి ఉంటే వ్యాపారులు దానికి రెండింతలు ధర చెప్పి వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. 90 శాతం వినియోగదారులు మోసాలకు గురవుతున్నారు. వినియోగదారుల తరుపున పోరాటం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అవసరమైతే వినియోగదారుల తరువున కోర్టులో కేసు వేసి వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు.వినియోగదారులు మోసానికి గురయితే వారి తరుపున ఉచితంగా కోర్టులో కేసు ఫైల్ చేయడానికి తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు.

ఉచిత న్యాయ సేవలు అందించేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. వినియోగదారులు 99636 33653 మరియు 83339 96645/46 ఈ ఫోన్ నంబర్లను సంప్రదించి ఉచితంగా సేవలను పొందవచ్చని చెప్పారు. జాతీయ అధ్య క్షులు నవిన్ శర్మ అద్వర్యం లో వినియోగదారులకు న్యాయం చేయటానికి జాతీయ స్థాయిలో గృహక్ బోలెగా (వినియోగదారులు చెపుతారు) అనే కార్యక్రమం జరుగుతుందని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ కి సంబంధించి విశాఖపట్నం లో పోస్టర్ ని ఆవిష్కరించడం జరిగిం దని అన్నారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పడ్రంకి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస నాయుడు, కార్యదర్శి ప్రసాద్ రాజు, విశ్వనాథ్ ,జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్, రాజా, జీవన్, శ్రీధర్, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా చింతకాయల అమ్మోరమ్మ ప్రథమ వర్ధంతి

## 500 మంది వృద్దులు, వితంతులకు దుప్పట్లు, చీరలు పంపిణీ



పరవాడ : చింతకాయల ముత్యాలు అమ్మ అయిన చింతకాయల అమ్మోరమ్మ ప్రధమ వర్ధంతి సందర్భంగా పరవాడ మండలము ముత్యాలమ్మపాలెం గ్రామంలో 500 మంది వృద్దులకు,వితంతులకు దుప్పట్లు మరియు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు మరియు తిక్కవానిపాలెం సర్పంచ్ చేపలు మసేను హజరై వీళ్ళు చేతులుమీదగా చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరము అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిహెచ్ అమ్మోరయ్య, గ్రామ ఉప సర్పంచ్ సూరాడనూకమ్మ పెంటయ్య, మైలపల్లి ధనలక్ష్మి అప్పన్న,పంచాయితీ వార్డ్ మెంబర్లు ఒలిశెట్టి పొలమ్మ, బొంది ముత్యాలమ్మ,అర్జిల్లి ప్రకాష్, చింతకాయల నూకరత్నం, సూరాడ సత్యవతి, సీనియర్ నాయకులు కొవిరి ముత్యాలు, సరదా ముత్యాలరావు కొవిరి తాతా రావు మరియు గ్రామ ప్రజలు మరియు చింత కాయల ముత్యాలు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపోలో హాస్పిటల్స్‌లో అరుదైన మరియు సున్నితమైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స



విశాఖపట్నం : విశాఖ అపోలో హాస్పిటల్స్‌లో 33 సంవత్సరాల వ్యక్తి, 8 సంవత్సరాలుగా అడపాదడపా ఎడమ పాదం నందు ముఖ్యంగా పాదం మధ్య బాగంలో వాపుతో బాధపడుతూ అపోలో హాస్పిటల్ని సంప్రదించారు. డాక్టర్ అబ్దుల్ డి ఖాన్ ఈ వ్యాధిని, టాలోనావిక్యులర్ మరియు కాల్కానియో క్యూబాయిడ్ కీళ్ళలో గణనీయమైన క్షీణత ఆర్థరైటిస్ వ్యాధిగా గుర్తించి అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నం నందు శస్త్రచికిత్స(సర్జరీ) చేశారు. డాక్టర్ ఖాన్ మాట్లాడుతూ డోర్సోమేడియల్ మరియు డోర్సో లేటరల్ మిడ్టార్సల్ పోర్టల్స్ ద్వారా టాలోనా విక్యులర్ ఆర్త్రోస్కోపీ, పార్శ్వ మరియు డోర్సోలెటరల్ పోర్టల్స్ ద్వారా కాల్కానియో క్యూబాయిడ్ ఆర్థ్రోస్కోపీ చేశారు. అతను రెండు కీళ్ల సైనోవెక్టమీ మరియు డీబ్రిడ్మెంట్ చేశారు. మైక్రోబయోలాజికల్ మరియు పాథలాజికల్ అనాలిసిస్ కోసం కణజాల నమూనా లనుకూడా తీసుకున్నారు. ఈ అత్యాదునిక మరియు క్లిష్టమైన వైద్య చికిత్స ద్వారా మొదటి రోజులోనే పేషెంట్ డిశ్చార్జ్ అయ్యారు.

మన ఏపీ రాష్ట్రంలో ఇలాంటి క్లిష్టమైన ప్రక్రియ ద్వారా వైద్య చికిత్స చేయడం ఇదే మొట్ట మొదటిసారి. పేషెంట్ మరియు అతని కుటుంబ సభ్యులు డాక్టర్ ఖాన్ మరియు అపోలో హాస్పిటల్స్ యజమాన్యంకి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు నిత్యావసరాలు పంపిణీ



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గొలుగొండ : అక్షయ పాత్ర ఫౌండేషన్ వారి సహకారంతో బిజెపి గొలుగొండ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసంపర్క్ అభియాన్ గాదె శ్రీనివాసరావు గారు, మండల అధ్యక్షుడు గుమ్మడు గణేష్ పర్యవేక్షణలో ప్రైవేటు టీచర్లకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాదె శ్రీనివాసరావు మాట్లాడుతూ కరోనా లాక్‌లౌన్ వలన పాఠశాలలు మూసివేయడంతో ప్రైవేటు టీచర్లకు జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి ఏమైనా సహాయం చేయాలని అక్షయ పాత్ర ఫౌండేషన్ వారి సహకారంతో నిత్యావసర సరుకుల పంపిణీ చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో...

ప్రధాన కార్యదర్శి పైల ప్రసాద్, యువ మోర్చా అధ్యక్షుడు పాద నరేష్, వార్డ్ మెంబర్ గాదె వెంకటనాగలక్ష్మి, గుమ్మడు వరహాలమ్మ, వైస్ ప్రెసిడెంట్ అల్లు నూకరాజు, ఇరాట అప్పలరాజు, కేలింగి కృష్ణారావు, పాత్రుడు(బుజ్జి) పాల్గొన్నారు.

# ఆగష్టు 9 ఆదివాసీ దినోత్సవ సందర్భంగా ఏజెన్సీలోని నాలుగో విడత డిఎల్‌సి గిరిభూమి పట్టాల పంపిణీ కి సిద్ధం కావాలి

## సమీకృత గిరిజనాభి సంస్థ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ



పాడేరు : ఆగష్టు-9 ఆదివాసీ దినోత్సవ సందర్భంగా ఏజెన్సీ లోని నాలుగో విడత డిఎల్ సి గిరిభూమి పట్టాల పంపిణీ కి సిద్ధం కావాలని సమీకృత గిరిజనాభి సంస్థ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల కృష్ణ ఆదేశించారు. సోమవారం 11మండలాల తాహశీల్దార్లు,ఎమ్పిడిఓల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4,020 పట్టాలు పంపిణీ చేయడానికి సిద్ధం చేయాలని 8,647 పెండింగ్ వున్నాయని ఈ నెలాఖరులోగా వాటిని పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. ఇప్పటికే 9 వేల ఎకరాలు పంపిణీ చేయడానికి సిద్ధంగా వున్నాదని ఆయన తెలిపారు. గిరిభూమి పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని ఆయన అన్నారు. ఇప్పటికే 1నుండి 3 డిఎల్ సి వరకు 80,000 ఎకరాలు పట్టాల పంపిణీ చేసామని రాష్ట్రంలో ఏ ఐటిడిఎ కూడా ఇంత భారీ ఎత్తున పట్టాల పంపిణీ జరగలేదని మన పాడేరు ఐటీడీఏ లో మాత్రమే జరిగిందని పిఓ తెలిపారు. 2,575 మంది భూమి లేని వారిని గుర్తించగా మరల సర్వే చేసి భూమి పట్టాలు పంపిణీ చేయాలని, ఆ గ్రామంలో లేకపోయినా ప్రక్క గ్రామంలో నైనా సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని పిఓ స్పష్టం చేశారు. 10,126 ఇన్ ఎలిజిబుల్ వున్నాయని వాటిని రీ సర్వే చేయాలని ఆయన ఆదేశించారు. డిఎల్‌సి ద్వారా 6, 817 ఇళ్ళు పట్టాలు పంపిణీ చేశామని తెలిపారు. 11మండలాలలో ఏకలవ్య పాఠశాల లకు ఉచితముగా భూమి ఇవ్వడానికి ముందుకు వస్తే భూములను సర్వే చేసి పక్కాగా రిజిస్ట్రేషన్ చేసుకొని తీసుకోవాలని తెలిపారు. ఇంటింటి కీ బియ్యం పంపిణీ పై పిఓ మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న వారందరికీ పక్కాగా బియ్యం పంపిణీ జరగాలని ఆదేశించారు. ఏజెన్సీలో ప్రస్తుతం జరుగుతున్న సంతల్లో దళారుల వ్యవస్థ చాలా ఎక్కువగా వుందని దానిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పిఓ తాహశీల్దార్లను ఆదేశించారు. కోవిడ్ పై మాట్లాడుతూ మూడో విడత ఆగష్టు లో వస్తుందని భావిస్తున్నాం కనుక కోవిడ్ ను అరికట్టడానికి వైద్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మందులు అందుబాటులో వుంచు కోవాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఏజెన్సీలో జియో, బియస్ ఎన్ఎల్ టవర్లు 30శాతమే పనిచేస్తున్నాయని 162 సెల్ టవర్లు వున్నాయని 3,272 గ్రామాలకు మాత్రమే ఉపయోగపడుతున్నాయని ఇంకా 70శాతం పూర్తి చేయాలనీ మారుమూల గ్రామాలకు ఉపయోగపడే టట్టు సెల్ టవర్లు నిర్మించుటకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.గ్రామాల్లో జీరో బ్యాంకు ఖాతాలు 3,844 తెరిచామని మారుమూల గిరిజన ప్రాంత గ్రామాల్లో 18 సం. వయస్సు నిండిన వారందరి చేతా బ్యాంకు ఖాతాలు తెరిపించడానికి చర్యలు చేపట్టాలని పిఓ వెలుగు సిబ్బంది ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్, 11మండలాల ఎమ్ ఆర్ఓలు, ఎమ్పిడిఓలు, వెలుగు ఎపిడి మురళీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సత్యదేవుని జన్మ నక్షత్ర పూజలు



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామి వారి దేవస్థానంలో రత్నగిరి వాసుడైన శ్రీ సత్య దేవుడి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా మంగళవారం స్వామి,అమ్మవార్లకు జన్మ నక్షత్ర పూజలు నిర్వహించారు.ముందుగా

వేకువజామున రెండు గంటలకు స్వామి వారిని అర్చక స్వాములు సుప్రభాతసేవతో మేలుకొలిపి అభ్యంగ స్నానమాచరింపశారు. అనంతరం పంచామృతాలతో అభిషేకించి స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలను ధరింపజేశారు. అనంతరం ప్రధాన ఆలయంలో మూల వరకు మహన్యాస పూర్వక అభిషేకాలు చేపట్టారు.ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లను ప్రధాన ఆలయాన్ని వివిధ సుగంధభరిత పుష్పాలతో అలంకరించారు.

అనంతరం 9 గంటలకు యాగశాలలో వేద పండితులు,వ్రత పురోహితులు ఆధ్వర్యంలో ఆయుష్య హెూమం మొదలు పెట్టి 11 గంటలకు పూర్ణహుతి గావించారు ఈ కార్య క్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఆలయ ఏఈవో దామెర కృష్ణారావు, సూపరిం టెండెంట్,సుబ్రహ్మణ్యం,ఆరై భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మ గ్రామ పంచాయితీలలో పలు సమస్యలు





అనంతగిరి : అనంతగిరి మండలంలో మారుమూల పంచాయతీల్లో మంగళవారంనాడు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, మరియు,జెడ్పిటిసి అభ్యర్థి శెట్టి.రాజు పర్యటించారు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మోటారు, బోరు గోడలు విరిగిపడ్డాయి, ట్యాంకులో నీరుకూడా ఉండట్లేదు.సుమారు గుమ్మ నుండి సిమ్మ ఊట గ్రామ వరకు 4 కి. మి" రోడ్డు వేయవలసి ఉంది.చాలా అధ్యయనం గా రోడ్డు మారిందని గుమ్మ గ్రామంలో సోలార్ విద్యుత్ సౌకర్య ప్లాంట్ సరిగ్గా పనిచేయకపోవడం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గుమ్మ సచవాలయం నిలిపి వేత, ఎందుకు కారణం-గుమ్మ గ్రామనికి భవనంలో, హెల్త్ కేర్ సెంటర్ లో కూడా పొనదిలోన ఉండి పోయింది. పట్టించుకునే నాథుడే లేడు.గుమ్మ గ్రామానికి రైతు బరోసా కేంద్రం కలిగి పునాది లోనే ,సరిబెట్టుకొని ఉన్నారు గుమ్మ పంచాయితీ సెల్ టవర్ ను కూడా నిర్మించాలిప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పట్టించుకోని అధికారులు సచివాలయం పునాదులు వేసి రెండు సంవత్సరాలు నడుస్తుంది కానీ ఇంత వరకు ఏ అధికారి కూడా పట్టించుకోలేదు గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మంగళవారం నాడు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, మరియు జెడ్పిటిసి అభ్యర్థి, శెట్టి రాజు గ్రామస్తులు తమ బాధలు చెప్పుకున్నారు ఈ కార్యక్రమంలో లోమండల నాయకులు పాంగి నాగేశ్వరరావు, సిహెచ్.సింహాద్రి, పాంగి అప్పన్న, ఎస్.అప్పలరాజు, ఎస్. దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# 25న దేశవ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల



గొలుగొండ : ఈ నెల 26న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం.మంగ, రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షులు సాపిరెడ్డి నారాయణ మూర్తి, పంచాయితీ పారిశు ద్యం కార్మక సంఘం నాయ కులు అప్పారావు, దేవత, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయ కులు కన్నబాబు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# జలాశయం సందర్శించిన ఇరిగేషన్ అధికారులు

- ఖరీఫ్ సీజన్ కు సాగునీరు అందిస్తాం



దేవరాపల్లి : మండలంలో రైవాడ జలా శయంను మంగళవారం ఇరిగేషన్ అధికారులు సీఈ సంపంగి సుగుణాకరావు, ఎస్ ఈ కే. సూర్య కుమార్, వర్క్ సూపరిండెంట్ గుణకర్, జలాశయాన్ని సందర్శించిన ఇటీవల జరిగిన ఆధునీకరణ పనులు పరిశీలించారు. అనంతరం జలాశయాన్ని పరిశీలించి వర్షాకాలంలో జలాశయం నిండే అవకాశముంది కనుక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం దేవరాపల్లి మీదుగా వెళ్లే పంట కాలువలు పనులను పరిశీలించారు.

కరోనా వైరస్ కారణంగా పనులకు అంతరాయం కలిగింది అని అలా అని పనులు నిలుపుదల చేయడం ఉండదని ఖరీఫ్ సీజన్ అనంతరం మరల పనులు యథాతథంగా ప్రారంభించి ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామన్నారు.

వారు వెంట రైవాడ జలాశయం డిఈఈ బి. మాధవి, సిహెచ్. గణపతి, సత్యంనాయుడు, తదితర జలాశయం అధికారులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధిపై జగన్ మోహన్‌రెడ్డి గొడ్డలి వేటు

## - పెండింగ్ ఉపాధి హామీ బిల్లులను తక్షణమే చెల్లించాలి

## - జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి గ్రహణం - తెదేపా నేతలు




విశాఖపట్నం : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న ఎన్ ఆర్‌జీఎస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ విశాఖ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించి, విశాఖజిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందచేసిన తెదేపా పోలిట్బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి. అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వర రావు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసరావు. విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ భరత్ .మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి. గవిరెడ్డి రామానాయుడు. గండి బాబ్జి నియోజకవర్గ ఇంచార్జ్ లు కిడారి శ్రావణ్. ప్రగడ నాగేశ్వరరావు. బత్తుల తాతయ్య బాబు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్. దూలి రంగనాయకులు. బోండా జగన్. విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్. ఏ పీ ఎం సత్యనారాయణ.డి. న్ రాజు. వినోద్ రాజ్.పి వి జి కుమార్. పోతుల రమణమ్మ. పి.సత్యవతి.ఆడారి మంజు, శుక్ల రవణమ్మ. కళావతి.సతివాడ శంకర్రావు. అడి గట్ల నాని బాబు. రొంగాలి మహేష్. సన్యాసినాయుడు. తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో చింతకాయల అయ్యన్నపాత్రుడు. బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఆంధ్రప్రదేశ్ లో మెటీరియల్ కాంపోనెంట్ కింద సిమెంటు రోడ్లు, గ్రామ పంచాయతీ కార్యాయాలయాలు, అంగన్ వాడీ భవనాలు,డ్రైనేజీ నిర్మాణం, సంపద తయారీ కేంద్రాలు, స్మశాన వాటికలు మొదగు అభివృద్ధి పనులను చెప్పట్టింది.తెలుగు దేశం హయంలో నరేగా పనులు 22.51 లక్షల కుటుంబాలకు మరుగుదొడ్లు కట్టించారు.4950 గ్రామ పంచాయతీను నిర్మించారని అన్నారు.5,978 గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహిత గ్రామ పంచాయతీను తీర్చిదిద్దారు. రూ. 2658 కోట్లతో 22,283 కిలోమీటర్ల మేదబిటి రోడ్లు, 24, 679 కిలోమీటర్లు సిసి రోడ్లు వేశారు.రూ.1673.99 కోట్ల వ్యయంతో 6, 15,809 పంట కుంటను తవ్వించాము రూ.187.96 కోట్లతో 5,855 అంగన్‌వాడీ కేంద్రాల్ని నిర్మించారు.రూ. 345.25 కోట్లతో 9,599 చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాలను నిర్మించారు.లోకేష్ కృషితో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో దేశ వ్యాప్తంగా 10 జిల్లాలు ఎంపికైతే అందులో 8 జిల్లాలు మనవి కావటం గర్వకారణమని చెప్పారు.రాష్ట్రంలో వై.సి.పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల అభివృద్ధికి గ్రహణం పట్టిందని ఎద్దేవా చేశారు. సొంత నిధులను ఖర్చు చేసి చిన్న చిన్న కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. సకాలంలో బిల్లులు రాక అప్పులు, వడ్డీలు కట్టలేక చాల మంది ఆస్తులు అమ్ముకొన్నారు. మరికొందరు ఆత్మహత్య చేసుకోన్నారు. గ్రామాల అభివృద్ధి చేసినా దానికి వై.సి.పి ప్రభుత్వం వేసినా శిక్షనా...? అని ప్రశ్నించారు.వై.సి.పి అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెం 350 తెచ్చి గ్రామాల్లో 3118 కోట్లు విలువైన 7782 పనులను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేయడం ఎంత వరకు సమంజసం,పనులు నిలిపివేతతో ఆగకుండా గ్రామాలు అభివృద్ధి కోసం పనులు చేసిన వారి మీద సైతం కక్ష సాధింపు చర్యలు చెప్పట్టడం అప్రజాస్వామికమని జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆ తరువాత 2019 మే ముందు చేసిన పనులకు సంబంధించి బిల్లులు నిలిపివేస్తూ మోమో జారీ చేయడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు.కోర్టు జోక్యంతో నిధులు విడుదల చేశామని కోర్టుకు చెప్పి ఇప్పటి వరకు నిధులు విడుదల చేయలేదు. ఐదు లక్షల లోపు పనులకు సంబంధించి 877 కోట్లు జీవో నెం 1092 తేదీ 22 ఏప్రిల్ 2021 విడుదల చేశామని కోర్టుకు తెలిపిన ప్రభుత్వం ఇప్పటి వరకు బిల్లులు చెల్లింపు జరపలేదు. బిల్లులు చెల్లింపుకు సంబంధించి నరేగా చట్టం చెబుతున్న నిబంధనలేమనగా... కేంద్రం విడుదల చేసిన నిధును స్టేట్ ఎంప్లాయ్ మెంట్ గ్యారెంటీ ఫండ్ కు మూడు రోజులలోపు విడుదల చేయాలి. లేని పక్షంలో భవిష్యత్తులో ఇచ్చే నిధునునిలిపివేస్తామని,నిధులు జాప్యమైన కాలానికి 12 శాతం వడ్డీతో కలిపి రాష్ట్ర ప్రభత్వం చెల్లించాలని స్పష్టంగా తెలియచేశారని గుర్తు చేశారు.నరేగా కింద పనులు చేసిన వారికి ప్రాధాన్యత క్రమంలో ఆన్లైన్లో చెల్లింపు జరపాలి. 2019-20 మరియు 2020 -21 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మెటీరియల్ కంపోనెంట్ క్రింద 4594 కోట్లు విడుదలచేసింది దానికి రాష్ట్ర ప్రభుత్వ వాటా 1531 కోట్లతో కలిపి మొత్తం 6125 కోట్లు నిధులు ఉన్న పెండింగ్ బకాయిలు చెల్లింపులు చేపట్టలేదు. 10 లక్షలకు పైబడిన 33244 పనులకు సంబంధించి ఎంబుక్మరియు 7 రకాల రిజిస్టర్స్ లో రికార్డ్ కాబడి సోషల్ ఆడిట్ పూర్తి అయి విజిలెన్స్ ఎన్.ఆర్.ఈ. జి. వద్ద ఎలాంటి పెండింగ్ లేని బిల్లులను చెల్లించకుండా మళ్ళీ విజిలెన్స్ ఎంక్వైరీ పేరుతో బిల్లులు పెండింగ్ పెట్టడం రాజకీయ కక్షసాధింపు కాదా...? అని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇప్పటికైనా కక్షసాధింపు చర్యలు మాని పెండింగ్ బిల్లులు 2000 కోట్లు తక్షణమే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. అధికారులు రాజకీయాలకు అతీతంగా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ యాక్ట్ 2005 మరియు కోర్టు ఆదేశాలకు లోబడి వరస క్రమంలో పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నారు.

## ఏజెన్సీలో ప్రత్యేక గిరిజన స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కిలో సురేంద్ర



అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం,. ఏజెన్సీ ప్రత్యేక గిరిజన స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలి,అంగన్వాడీలు, ప్రాదమికవిద్య వ్యవస్థ నష్టం కల్గిస్తున జీవో 172 ఏ రద్దుచెయ్యాలిఏజెన్సీలోనిఅంగన్వాడీలు,ప్రాథమిక విద్యావ్యవస్థలు నాశనం చేస్తున్న నూతన విద్యావిధానం రద్దు చెయ్యాలి, సీపీఎం అనంతగిరి, అరకువేలి, డుంబ్రిగుడ మండలాల సీపీఎం పార్టీ ముఖ్యకార్యకర్తలు సమావేశం అరకువేలి గిరిజనసంగం కార్యాలయంలో జరిగిందిఈసమావేశంలో సీపీఎం రాష్ట్రకమిటి సభ్యుడు కీల్లోసురేంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ కెలాండర్ నిరుద్యోగులకు తీవ్రమైన నిరాశ కల్గిందిని గిరిజనప్రాంతంలోని నిరుద్యోగులు ఎన్నోఏళ్లుగా ఎదురుచూస్తున్న స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ జాబ్ కెలాండర్లో లేకపోవడంతో గిరిజన నిరుద్యోగులు తీవ్రంగా నిరాశ చెందారని రాష్ట్రప్రభుత్వం తక్షణమే ఏజెన్సీలోని స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలని డిమాండ్ చెయ్యడమైనది అంగన్వాడీ,ప్రాదమికవిద్య వ్యవస్థ నాశనం చేసే జీవో నంబర్ 172ఎ ను రాష్ట్రప్రభుత్వం వెంటనే రద్దు చెయ్యాలని ఏజెన్సీలోని అంగన్వాడీ వ్యవస్థ ఉండ డంతో మారుమూల గిరిజన బాలబాలికలకు మరియు బాలింతలకు పౌష్టికాహారం



అంది కొంతైనా గిరిజనులు ఆరోగ్య సేవలు అందుతుంది గిరిజన ప్రాంతాల్లో చిన్నపిల్లలకు,గర్భిణులకు అరోగ్యసేవలైన వ్యాక్సినేషన్ కార్యక్రమాలు నిర్వహించి గిరిజనుల ఆరోగ్యం కాపాడడానికి కీలకపాత్ర పోషిస్తు ఏజెన్సీలో మాత, శిశు మరణాలు తగ్గడానికి కీలకంగా అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తుందిఅంగన్వాడీ కేంద్రాలను ఫ్రీ స్కూల్స్ గా మార్చడంతో గిరిజనుల ఆరోగ్య వ్యవస్థ తీవ్రమైన ఇబ్బందుల్లో పడుతుందినూతన విద్యావిధానం అమలులో బాగంగా అంగన్వాడీ లను ఫ్రీ స్కూళ్ళుగా మార్చడంతో 3,4,5 తరగతులు విద్యార్థులను హైస్కూల్స్ లో కలపడంతో ఏజెన్సీలోని జివికె స్కూల్స్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు కనుమరుగు అయ్యి గిజనవిద్య తీవ్రమైన ప్రమాదంలో పడుతుందికేంద్రప్రభుత్వం తెచ్చిన నూతన విద్యావిధానం రద్దుచేయాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది ఈకార్యక్రమంలోసీపీఎంజిల్లాకార్యదర్శివర్గా సభ్యుడువి.ఉమామహేశ్వరరావు, సీపీఎం జిల్లాకమిటి సభ్యుడు డి.గంగరాజు, అనంతగిరి, అరకువేలి, డుంబ్రిగుడ మండలాల సీపీఎం మండల కార్యదర్సులైన కె.మోసియా, కె.రామారావు ఎస్.బి.పోతూరాజు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో

## పూల్ కార్మికుల పనిని పాత పద్ధతిలో తిరిగి కల్పించాలి

### బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్






విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పోర్టు డిఎల్‌బి కార్గో హ్యాండ్లింగ్ ప్రైవేట్ వర్కర్స్ పూల్ కార్మికుల సమస్యలును పాత పద్ధతిలో కార్మికుల పనిని తిరిగి కల్పించమని బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ ను కలసి వేడుకోవడం జరిగింది. ఈ విషయం పై పోర్ట్ ఛైర్మెన్ మరియు షిప్పింగ్ మినిస్టర్ గారితో వ్యక్తి గతంగా మాట్లాడటం జరిగిందని, వారు కూడా సానుకూలంగా స్పందించారని మాధవ్ కార్మికులకు తెలియచేయటం జరిగినది. కార్మికులు అందరూ కలసి పూల్ కార్మికుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా మాధవ్ ని ఎన్నికోవడం జరిగింది. కరోనా కారణంగా పనిలేక ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న కార్మికులను చూసి వారు పెద్ద మనసుతో కార్మికులకు నిత్యావసర వస్తువుల ను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజేపి విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, బిజేపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్ర మోహన్, బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ జిల్లా ఇంఛార్జి మరియు మాజీ పోర్ట్ ట్రస్టీ ఎస్‌వివిఎస్.ప్రకాష్ రెడ్డి, మత్స్య కార సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి మహేష్ మరియు ప్రైవేట్ వర్కర్స్ పూల్ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసుపల్లి సతి రాజు, సెక్రెటరీ వాసుపల్లి తాతా రావు, ఉపాధ్యక్షులు బొబ్బరి ఈశ్వర రావు, బంగారి, కార్మికులు పాల్గొనడం జరిగింది.

## 103 వ రోజు స్టీల్ ప్లాంట్ పరిరక్షణ దీక్షలు

విశాఖపట్నం : వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై జీవీఎంసీ వద్ద అఖిలపక్ష కార్మిక సంఘాలు చేస్తున్న దీక్షలు 103 వ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు సిఐటియు జగదాంబ జోన్ కార్మికులు దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు నగర ఉపాధ్యక్షులు వై రాజు గారు మాట్లాడుతూ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా దీక్షలో పాల్గొన్న కార్మికులందరికీ అభినందనలు తెలియజేశారు. వేసవికాలంలో ఎండలు లెక్కచేయక కోవిడ్ ఉద్ధృతంగా ఉన్న సమయంలో కూడా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ గవర్నమెంట్ వారి సూచనలను మీరకుండా క్రమశిక్షణతో దీక్షలను కొనసాగించి ఇవాళ హోరున వర్షం పడుతున్నప్పటికీ దీక్షల్లో పాల్గొనడం కార్మిక వర్గం యొక్క చైతన్యానికి నిదర్శనం అని తెలియజేశారు. బీజేపీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకు ఇదే స్ఫూర్తితో పోరాటం కొనసాగుతుందని కేంద్రం మెడలు వంచి స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర కమిటీ సభ్యులు సుబ్బారావు, సిఐటియు జగదాంబ జోన్ అధ్యక్ష, కార్యదర్సులు శేఖర్, కేవీపీ చంద్రమౌళి, బిల్డింగ్ యూనియన్ నాయకులు నర్సింగరావు, మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు సంతోష్, ముఠా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### సుమారు 2కోట్లు వ్యయంతో

## పలు కార్యక్రమాలు ప్రారంభం

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అధీప్ రాజ్ హాజరు



పరవాడ : పరవాడ మండలం లో ఎన్టీపిసి సియస్ అర్ నిధులు 53 లక్షలు , ఎన్ అర్ ఇజియస్ నిధులు 18 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించబడిన, జల జీవన్ మిషన్ నిధులు 44.50 లక్షల రూపాయలు తో నిర్మించతలపెట్టిన వివిధ అభివృద్ధి పనులను కార్యక్రమాలను పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ హజరై అయన చేతులు మీదగా ప్రారంభించారు. మేజర్ పంచాయతీ లో నూతనంగా నిర్మించిన సామాజిక మరుగు దొడ్లు, మంచి నీటి వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు, అనంతరం వాడచీపురుపల్లి పంచాయతీ లో గొల్లపేట, వెంకటాపురం గ్రామాల్లో జల జీవన్ మిషన్ పథకాలకు శంకుస్థాపన చేసి , అనంతరం విస్సన్నపేట గ్రామంలో జల జీవన్ మిషన్ పథకం కి శంకుస్థాపన చేసి, కమ్యూనిటీ టాయిలెట్స్, సి.సి రోడ్లు ప్రారంభించారు. అదేవిదంగా నాయుడుపాలెం పంచాయతీ లో సిమ్మన్న గారి దొడ్డి లో జల జీవన్ మిషన్ పథకానికి శంకుస్థాపన చేసి , వెంకటపత్తిపాలెం లో సి.సి.రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ కరోనా నేపథ్యంలో అభివృద్ధి పనులు కుంటు పడిన మాట వాస్తవమేనని, అయితే కరోనా తీవ్రత తగ్గిన నేపథ్యంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు.కులమత వర్గ బేధాలు లేకుండా, పార్టీల అంతరాలు చూడ కుండా ప్రజాపాలన అందించడమే వైయస్‌ఆర్సీపీ ప్రభుత్వ లక్ష్యమని అని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారన్నారు. ఎక్కడా అవినీతి, పక్షపాతం లేకుండా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని అన్నారు.అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, నిత్యం సేవ చేయాలన్న సంకల్పంతో తాము అభివృద్ధి పనులను ముమ్మరం చేస్తున్నామన్నారు. .సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఏ సమయంలో వచ్చిన వాటిని తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు మాట్లడుతూ కుల,మత,వర్గ,లింగ విచిక్షీత బేధాలు లేకుండా పార్టిలుకు అతీతింగా ప్రజా పాలన అందించడమే సర్కార్ యొక్క ముఖ్య ఉద్దేశమనీ అయన అన్నారు.జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ,పైల అప్పల నాయుడు, పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, నాయుడు పాలెం సర్పంచ్ కుండ్రపు వరలక్ష్మి సీతారామయ్యపెదిశెట్టి పూజ శేఖర్, వెన్నెల అప్పారావు, బోండా కనకరావు, వెన్నెల సన్యాసి రావు, అప్పారావు నాగమణి, శ్రీను, బంధం నగేష్, శ్రీను, బూస అప్పలరాజు, బండారు కృష్ణ బాబు కోన రామారావు, కుండ్రపు తాతజీ, పైల సత్యనారాయణ (బొబ్బిలి), బొద్దపు చిన్నారావు, ఈశ్వరరావు, చారు పతక్ , సచి వాలయం సిబ్బంది, వాలంటీర్స్, పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

### నాయుడుపాలెం కార్యక్రమంలో ఎమ్మెల్యే అధీప్‌రాజ్



పరవాడ : గ్రామాలు అభివృద్ధి వైసీపీ ప్రభుత్వముతోనే సాధ్యపడుతుంది అని పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ తెలిపారు. మంగళవారము పరవాడ మండలము నాయుడుపాలెం పంచాయితీ పరిధిలో గల సిమ్మన్నగారిదొడ్డిలో జలజీవన్ మిషన్ పథకానికి శంకుస్దాపన మరియు వెంకటపతిపాలెం సిసి రహదార్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్దానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ చేతులు మీదగా ప్రారంభించారు. అనంతరము అయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి వైసిపి ప్రభుత్వముతోనే సాధ్యపడు తుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు, వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు సీతా రామయ్య వరలక్ష్మి, ఎంపిటీసి అభ్యర్ది బండారు కృష్ణబాబు, యమహనాయుడు మరియు మండ లములో గల అధికారులు నాయకులు, తద తరులు పాల్గొన్నారు.

# ఎన్జీఓల ద్వారా గిరిజనులకు వైద్య సేవలు

## - శ్రీ స్వాత్మానందేంద్రకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి హామీ



అటవీ ప్రాంతాల్లో వైద్య సేవలందించేందుకు స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహిస్తున్నట్లు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి రేణుకా సింగ్ ప్రకటించారు. గిరిజనుల కోసం వైద్య సేవలను అందించే స్వచ్ఛంద సంస్థలకు అవసరమయ్యే మౌళిక సదుపాయాలను కేంద్రం సమకూరుస్తుందని తెలిపారు. మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రి రేణుకా సింగ్ అధికారిక నివాసాన్ని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి సందర్శించారు. గిరిజన ప్రాంతాల్లో విశాఖ శారదాపీఠం చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఆదివాసీలకు కనీస వైద్య సేవలు అందడం లేదని స్వామీజీ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్రలో వైద్య రంగానికి సంబంధించిన సమస్యలను తమ దృష్టికి వచ్చాయన్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని అన్యమతాలు మతమార్పిడులకు పాల్పడుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి రేణుకా సింగ్ ఎన్జీఓలు ఆసుపత్రులు ఏర్పాటు చేస్తే మౌళిక సదుపాయాలను కేంద్రమే సమకూరుస్తుందన్నారు. సిబ్బంది నియామకాలకు కూడా ప్రభుత్వ సహకారం ఉంటుందని స్వామీజీకి చెప్పారు. గిరిజన ప్రాంతాలపై పీఠం చూపుతున్న చొరవను ప్రశంసించారు. మంత్రి రేణుకా సింగ్ ను స్వామీజీ శాలువాతో సత్కరించి శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఆది శంకరాచార్యుల వారి ప్రతిమను బహూకరించారు.





**ఢిల్లీలో బీజేపీ జాతీయ నేతలను కలిసిన స్వాత్మానందేంద్ర**

విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. కేంద్ర ఉక్కు, గిరిజన శాఖా మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే, బీజేపీ జాతీయ నేత మురళీధరరావులను ఆయన కలిసారు. ఆదివాసీల కోసం పీఠం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. హిందూ ధార్మిక సంస్థలకు స్ఫూర్తినిచ్చే విధంగా విశాఖ శారదాపీఠం కార్యకలాపాలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి ప్రశంసించారు. పీఠం కార్యకలాపాలకు గిరిజన శాఖాపరంగా తమ మద్దతు ఉంటుందని హామీనిచ్చారు.

ఈ ఏడాది పీఠం నిర్వహించనున్న శరన్నవరాత్రి మహోత్సవాల కోసం విశాఖ వస్తానని తెలిపారు.

### ప్రజలను ప్రకృతితో అనుసంధానించడంతో

# స్వచ్ఛమైన సమాజం సాధ్యం

**- జిల్లా ఎస్ బొడ్డేపల్లి కృష్ణారావు**



విశాఖపట్నం : స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా స్వచ్ఛ్ తా పక్వాడా పక్షం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం హెచ్ పీ సి ఎల్ వారు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం మరియు ప్రజలను ప్రకృతి తో అనుసంధానించడంతో స్వచ్ఛమైన సమాజం సాధ్యమని అన్నారు. హెచ్పీసీఎల్(విశాఖ రిఫైనరీ) సంస్థ హెచ్.ఆర్ మేనేజర్ నాగేశ్వర్ మాట్లాడుతూ సంస్థ కోవిడ్ మహమ్మారి నుండి రక్షణార్థం జిల్లా పోలీసులకు ఫేస్ షీల్డ్ లను బహూకరించారు.

ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందితో పరిసరాల పరిశుభ్రత పై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో యస్.అప్పలనాయుడు డి.ఎస్.పి డి.ఎస్.బి., ఇన్స్పెక్టర్ లు పి.వి.వి.నరసింహారావు, స్వామినాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ హెచ్పిసిఎల్ అధికారులైన శ్రీనివాసరావు, మహేష్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ డోస్ వ్యాక్సినేషన్ వేసుకున్న నగర మేయర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అల్లిపురం లోని భీమ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోవీషీల్డ్ వ్యాక్సినేషన్ వేయించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మొదటి డోస్ వేసి 84రోజులు పూర్తి అయినందున రెండవ డోస్ వ్యాక్సినేషన్ వేయించుకున్నానని, 45 సంవత్సరాలు పై బడిన వారు వ్యాక్సిన్ వేయించుకోవాలని, అలాగే 5 సం. ల లోపు చిన్న పిల్లల తల్లులు కూడా వ్యాక్సిన్ వేయించుకోవాలని మేయర్ తెలిపారు. కోవిడ్ వైరస్ కొద్దిగా తగ్గినప్పటికీ పూర్తిగా తొలగిపోలేదనీ, వ్యాక్సినేషన్ వేసుకున్నా కూడా మాస్కులు ధరించాలని, చేతులు శుభ్రంగా కడుగు కోవాలని, భౌతిక దూరం పాటించాలని సూచించారు. అర్హత ఉండి వ్యాక్సిన్ వేయించుకోవడానికి వచ్చిన ప్రతీ ఒక్కరుకు వ్యాక్సిన్ వేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, డాక్టర్లు, సంబంధిత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కెకె రాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి మెడికల్ కిట్స్ అందజేసిన రెడ్డి ల్యాబ్స్ యాజమాన్యం



విశాఖసిటీ : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో రెడ్డి ల్యాబ్స్ వారు విశాఖ జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ కు ఎన్-95మాస్కులు , ఆక్సిజన్ ఎక్విప్మెంట్స్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనా మహమ్మారిని ఎదుర్కొనడంలో ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్వర్యంలో ఈ ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుం దని దీనికి ఫార్మా కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘ సేవకులు ముందుకు వచ్చి అనేక విధాలుగా సహాయసహకారాలు అందించారని అన్నారు. అలాగే వచ్చే థర్డ్ వెవ్ ను కూడా దృష్టిలో ఉంచుకొని రెడ్డి ల్యాబ్స్ యాజమాన్యం వారు జిల్లా కలెక్టర్ కి మాస్కులు, ఆక్సిజన్ ఎక్విప్మెంట్స్ మొత్తం 75 లక్షలు విలువ చేసే మెడికల్ కిట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి ల్యాబ్స్ యాజమాన్యం కు జిల్లా ప్రజల తరఫున నేను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని కేకే రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ల్యాబ్స్ ప్రతినిధులు కె వి ఎస్ ఎన్ రాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ , తదితరులు పాల్గొన్నారు.

### జివిఎంసి లో స్థాయి సంఘం

# ఎన్నికల తేది ఖరారు



విశాఖపటం : ప్రభుత్వ ఆదేశాల మేరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో 10 మంది స్థాయి సంఘం సభ్యుల ఎన్నిక ప్రక్రియ మొదలు అయిందని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన తెలిపారు. తేది.13.07.2021 నుండి తేది.19.07.2021 వరకు ప్రతీ రోజు ఉదయం 11 గం. లనుండి మధ్యాహ్నం 3 గం. ల వరకు అదనపు కమిషనర్-2 వారి కార్యాలయం నందు నామినేషన్లు స్వీకరిస్తారని, నామినేషన్ పత్రాలను జివిఎంసి ప్రధాన కార్యాలయం కార్యదర్శి విభాగం పనివేళలలో పొందవచ్చునన్నారు. తేది.23.07.2021 మధ్యాహ్నం 3 గం. ల లోపు నామినేషన్ ఉపసంహరించుకోవచ్చని, తేది.27.07. 2021 ఉదయం 10 గం. ల నుండి మధ్యాహ్నం 2 గం. ల వరకు జివిఎంసి ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియ జరుగునని, అదే రోజు మధ్యాహ్నం నుండి ఓట్లు లెక్కింపు జరిపి ఫలితాలను వెల్లడించబడుతుందని కమిషనర్ తెలిపారు.

# అన్నీ గుర్తు పెట్టుకుంటాం

**తెదేపా అధినేత చంద్రబాబు**



పొన్నూరు: తమ పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని.. చట్టాన్ని ఉల్లంఘించి పనిచేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని తెదేపా అధినేత చంద్రబాబు హెచ్చరించారు. వైకాపా అవినీతి నుంచి దృష్టి మరల్చేందుకే తమ పార్టీ నేతలపై కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. గుంటూరు జిల్లా చింతలపూడిలో తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రను చంద్రబాబు పరామర్శించారు. సంగం డెయిరీ కేసు వ్యవహారంలో అరెస్టయి జైలుకి వెళ్లొచ్చిన నరేంద్ర ఇంటికి తెదేపా అధినేత వెళ్లారు. పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఆయనకు చెప్పారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

"ధూళిపాళ్ల నరేంద్రకు ప్రజలు కూడా అండగా నిలవాలి. వైకాపా నేతల అవినీతిపై కేసులు పెడితే విచారణకు కోర్టులు కూడా సరిపోవు. రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. చట్ట వ్యతిరేకంగా ప్రజల్ని, తెదేపాను ఎలా హింసిస్తున్నారో వాటన్నింటినీ గుర్తు పెట్టుకుంటాం. భవిష్యత్‌లో అన్నింటిపైనా సమీక్షలు చేస్తాం. రాయలసీమలో ముఠాకక్షలపై కఠినంగా వ్యవహరించి ప్రశాంతత తీసుకొచ్చాం. అక్కడ ఇప్పుడు మళ్లీ హత్యారాజకీయాలు ప్రారంభిస్తున్నారు.. ఇది సబబా?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

# పచ్చదనంతోనే భవిష్యత్తు

**రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం**



శ్రీకాకుళం : పచ్చదనంతోనే మానవ భవిష్యత్తు ఆధారపడి ఉందని రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. జగనన్న హరిత వన హారం కార్యక్రమంలో భాగంగా సరుబుజ్జిలి జంక్షన్ నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వరకు రోడ్డుకు ఇరువైపులా సుమారు రెండు వందల మొక్కలను నాటే కార్యక్రమంనుశాసన సభ స్పీకర్ మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ సీతారాం మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమం అందరి బాధ్యత అన్నారు. పచ్చదనం విలువ తెలియక ప్రజలు నిర్లక్ష్యం చేస్తున్నారున్నారు. చెట్లను ఎక్కడికక్కడ నరుక్కుంటూ పోతున్నారని, చెట్లు నరకడం అంటే మానవ జీవితాన్ని నారుక్కున్నట్లేనని ఆయన పేర్కొన్నారు. ఇంత గొప్ప ప్రయోజనకారి అయినటువంటి వృక్షాన్ని పెంచుకోవాలనే ఆలోచన మేధస్సు కలిగినటువంటి మన మేధస్సుకు రాకపోవడం మన వినాశకానికి ప్రధానమైన కారణం అన్నారు. ఇల్లు కట్టేటప్పుడు మొక్క నాటాలనే మార్గదర్శకాలు ఇవ్వాలని అప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు వద్ద విధిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఆయన చెప్పారు. ప్రకృతిని నాశనం చేస్తున్నామన్నారు. ఈ విధంగా నాశనం చేయడం వలన భావితరాలకు మనుగడ లేకుండ పోతుందని ఆయన పేర్కొన్నారు. మంచి వాతావరణం ఉండుటకు పచ్చని చెట్లు ఎంతో దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ఆయన పిలుపునిచ్చారు. వాతావరణ సమతౌల్యం దెబ్బతింటుందని పర్యావసానంగా అనేక అనర్థాలు కలుగుతున్నాయని గ్రహించాలని పేర్కొన్నారు. ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్నాయని, భూగర్భజలాలు ఎండిపోయే పరిస్థితులు వస్తున్నాయని, వాతావరణంలో కాలుష్య ప్రభావం పెరుగుతోందని ఆయన అన్నారు. మంచి గాలి, నీరు, వాతావరణం భావితరాలకు అందిస్తే సకల సంపదలు అందించినట్లేనని ఆయన అన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిల్స్, చెవిటి మూగ వారికి వినికిడి పరికరాలు, స్టిక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె.కె.కృత్తిక, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రాధ, ఎంపీడీవో, తహశీల్దార్, స్థానిక నాయకులు బేవర మల్లేశ్వరరావు, మాజీ ఎంపీపీ కే.వీ.జి.సత్యనారాయణ, సూరవరపు నాగేశ్వరరావు, కోవిలపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పూర్తి చేసిన వారికి గీతంలో ప్రత్యేక కోర్సులు

సాగర్‌నగర్ : ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఒక్క ఇంజనీరింగులోనే కాక ఇతరత్రా విద్యా అవకాశాలను కల్పిస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వివిధ కోర్సులను అందిస్తోంది.ఇంటర్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం విశ్వవిద్యాలయం అందిస్తున్న కోర్సుల వివరాలు.

**ఇంటర్ తరువాత న్యాయవిద్యా కోర్సులు:**

న్యాయవాద వృత్తిలో ప్రవేశించాలనే వారికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం స్కూల్ ఆఫ్ లా ఐదేళ్ల న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశాలను కల్పిస్తోంది. ఆర్ట్స్ మరియు కామర్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారికి సహితం న్యాయ విద్యను అభ్యసించేందుకు అవకాశం లభిస్తోంది. ముఖ్యంగా న్యాయవాద వృత్తిని స్వీకరించాలనుకునే వారికి ఇంటర్ ప్రధాన అర్హతగా స్కూల్ ఆఫ్ లా ద్వారా ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్‌బి మరియు బిఎ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2021 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు.

**బైపిసి,ఎంపిసి విద్యార్థులకు బిఎస్సీ, బిసిఎ, బిఇఎమ్ కోర్సులు:**

ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ,బిఎస్సీలో బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్, బయోటెక్నాలజీ,ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్,పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నారు.

**ఇంటర్ విద్యార్థులకు ఫిజియోథెరపీ కోర్సులో ప్రవేశం**

గీతం స్కూల్ ఆఫ్ ఫిజియో థెరపీలో ఈ ఏడాది 2021 విద్యా సంవత్సరం నుంచి కొత్తగా నాలుగేళ్ళ కాలవ్యవధి గల ఫిజియో థెరపీ కోర్సుకు అడ్మిషన్లు ప్రారంభించారు. ఇంటర్‌లో బయాలజీ, పిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో 60 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఏడాది జాతీయ స్థాయిలో జరిగే నీట్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు లేదా గీతం ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రవేశాలు కల్పిస్తారు.

**ఇంటర్ విద్యార్థులకు నర్సింగ్ కోర్సుల ప్రవేశం**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ కోర్సులో 2021 సంవత్సరానికి గాను పరిమిత సీట్లలలో ప్రవేశాలకు ఈ ఏడాది దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అతి తక్కువ ఫీజుతో బిఎస్సీ నర్సింగ్ కోర్సు నిర్వహిస్తున్నారు.

ఈ కోర్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించవచ్చు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

# మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మరియు డ్వామా పీడీ ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కలిసి విశాఖ ఏజెన్సీలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేసిన రోడ్లు,కాంప్ పొండ్ వాల్స్ , బిటి రోడ్స్, గ్రావెల్ రోడ్స్, మెటల్ రోడ్స్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు డ్వామా పీడీ కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ వ్యాప్తంగా ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా పెండింగ్ బిల్లులు సుమారుగా 104. కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయవలసి ఉన్నప్పటికీ...

ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అభివృద్ధి మధ్యలోనే అగిపి పోయిందని ప్రభుత్వం వెంటనే బకాయి నిధులు వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com